నవతెలంగాణ

వరంగల్

1

గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com



కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఆపరేటర్లకు 8 నెలలుగా వేతనాలు అందని వైనం
- శ్రమ దోపిడికి గురవుతున్న పంచాయతీ ఆపరేటర్లు
- ప్రభుత్వ పథకాలలో వారిదే కీలక పాత్ర అధికారులు స్పందించి వెంటనే
- పెండింగ్ వేతనాలు అందించాలి

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రానికి గ్రామాలు పట్టుకొమ్మలలాంటివి. కాగా గ్రామాలలో జరిగే ప్రతి కార్యకలాపాలను అంతర్జాలంలో పొందుపరిచే కంప్యూటర్ ఆపరేటర్లకు నెలసరి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో కూరుకపోయిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. వివరాల్లోకి వెళితే ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు గత పది సంవత్సరాలుగా గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న నిధులనుండి రొటేషన్ పద్ధతిలో వేతనాలు పొందుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర నిధులు రాకపోవడంతో ఆపరేటర్ల వేతనాలు సమయానికి అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా జిల్లాలో పనిచేస్తున్న ఆపరేటర్ల ఒక్కరికి 6 నుండి 8 నెలలగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే తరుణంలో తక్షణమే ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఏవో జయలక్ష్మి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌వో విజయలక్ష్మిలకు బుధవారం ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగారపు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సమయపాలన లేకుండా ఉన్నతాధికారుల సూచన మేరకు ఆదేశించిన పనులు సకాలంలో పూర్తి చేస్తున్నామన్నారు. కాగా గత ఎనిమిది మాసాల నుండి జిల్లాలో పనిచేస్తున్న ఆపరేటర్ల వేతనాలు అందకపోవడంతో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. కుటుంబ పోషణ భారంగా మారి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయపాలన లేకుండా పనిచేయడంతో మానసికంగా కుంగిపోయి అనారోగ్య పాలవుతున్నామని మనోభావం వ్యక్తం చేశారు. సరైన ఉద్యోగ భద్రత లేదని, హెల్త్ కార్డులు లేవని అనివార్య కారణాల వలన ఆపరేటర్లకు ఇబ్బందులు ఎదురైతే ఆదుకునే నాధుడు లేరని, తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకంలో ఆపరేటర్లు కీలక పాత్ర పోషించి ప్రభుత్వ పథకాలను విజయవంతంగా పూర్తి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ఈ పంచాయతీ ఆపరేటర్లదే కీలకపాత్ర ఉంటుందని తెలిపారు. గ్రామాల నుండి సమాచారం ఉన్నతాధికారులకు చేరవేయడంలో ఆపరేటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ఆపరేటర్ల సమస్యలను రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి పెండింగ్ వేతనాలను వెంటనే జమ చేయాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు జంగ శైలజ, కోశాధికారి సంతోష్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, కమిటీ సభ్యులు బాబు, స్వరాజ్, మౌనిక, గుణశ్రీ, షబానా, శ్రీలత, సునీత, రాజేష్, సతీష్, నవీన్, శ్రీను, సందీప్, ఓమ సురేష్, సంతోష్, సతీష్, తిరుమలతో పాటు పలువురు ఆపరేటర్లు పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-నర్సంపేట



బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి ర్యాలీ చేపట్టి ఆర్డీవో పి.ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మహాదేవుని జగదీష్ మాట్లాడుతూ దేశంలో 1931 బ్రిటిష్ పాలనలో కులజనగణన చేపట్టారని, స్వాతంత్రం అనంతరం ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టలేదని, 2011 సంవత్సరంలో చేపట్టిన జనాభా లెక్కలు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, చట్ట సభలలో బడ్జెట్‌లో బీసీల వాటా బీసీలకు దక్కాలన్నారు. ఈకార్యక్రమంలో కో-కన్వీనర్లు ఓర్సు సాంబయ్య, ఆకారపు మోహన్, షేర్ల శ్రీనివాస్, కూచన రవీందర్, ఇల్లందుల సాంబయ్య, వెంకన్న, అనూష, అరుణ, పద్మ స్వప్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ- సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ


నవతెలంగాణ-వరంగల్



బల్దియా పరిధి కాశిబుగ్గ సర్కిల్ కు చెందిన పోచమ్మ మైదాన్ లో గల సీఎస్‌సీ సెంటర్ (సర్కిల్-7) ఈ-సేవా కేంద్రం ను బుధవారం బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రోజువారీ వసూళ్ల తీరును సిబ్బందిని అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న పన్ను వసూళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేస్తూ రోజువారీ ట్రెజరీ సమర్పించిన కలెక్షన్ షీట్ నిర్వహణతో పాటు సీఎస్‌సీసెంటర్ నెలవారీ కలెక్షన్ (వసూళ్ల) రికార్డు నిర్వహించాలని, సమీపంలో గల సీఎస్‌సీ కేంద్రాల్లో ఆస్తిపన్ను చెల్లించేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని, పన్నులు చెల్లించు కేంద్రాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పన్నులు సకాలంలో చెల్లించేలా కోరాలని, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ పన్నుల వసూళ్ల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని రంగంలోకి దిగాలని, పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న సంస్థలను లక్ష్యం చేసుకొని వసూళ్లు చేయాలని, పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని, మార్చి 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రతి వార్డు అధికారి, బిల్ కలెక్టర్ రోజువారీ లక్ష్యాలను సాధిం చాలని కమిషనర్ అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో గల శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీకి బుధవారం గ్రామానికి చెందిన కీ.శే రొడ్డ భిక్షపతి జ్ఞాపకార్థం వారి కొడుకులు, కోడళ్ళు రాజు-రజిత, మధుకుమార్-అఖిల ఆలయ పునర్నిర్మాణానికి రూ.పదివేలు, అదే గ్రామానికి చెందిన కీ.శేలు బోయిని రాజమ్మ ఆమె భర్త ఎల్లయ్య కుమారుడు వెంకన్న-స్వరూప దంపతులు రూ.10116లు విరాళంగా అందజేసినట్లు ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

ఎమ్మెల్యే కడియం కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:



రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఎబీసీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గత 30ఏళ్లుగా దండోరా ఉద్యమానికి సహాయ సహకారాలు సహకారాలు అందిస్తూ నేడు వర్గీకరణ అంశం కార్యరూపం దాల్చేందుకు అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి, ఎబీసీ కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం చాలా సంతోషకరమైన విషమయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగ, మాదిగ ఉప కులాలు రుణ పడి ఉండాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్కులలో.. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి





- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

పార్కులలో పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఉన్న వివిధ పార్కులలో దెబ్బతిన్న జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆటవస్తు వులకు మరమ్మత్తులు, దెబ్బతిన్న లైటింగ్ ఏర్పా టు, నీటి సరఫరా పునరుద్ధరణ, నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో వాటి పురోగతిపై కమిషనర్ సమీక్షా నిర్వహించారు. పార్కులలో లైటింగ్ పనుల పురరుద్ధరణకు సంబంధించి 18 పార్కుల్లో చేపట్టిన లైటింగ్ మర మత్తులు ఈఈ ఎస్ఎల్ లైట్ ల బిగింపు సంబంధిత ఫోటోలు పంపించాలని ఈఈ ని ఆదేశించారు. నగర పరిధిలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న మీడియన్‌లలో ఉన్న మొక్కలపై దుమ్ము ధూలి పేరుకు పోయి ఉన్నాయని, వాటిపై గ్యాంగ్ వర్క్ చేపట్టి నీటిని పిచికారి చేసి తొలగించాలని, రాంపూర్ నుండి కాజీపేట వరకు ఉన్న మీడియన్‌లలో ఉన్న గ్యాప్ ఫిల్లింగ్ ప్రక్రియ చేపట్టాలని, పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో మోనో కార్పస్ మొక్కల ఎదుగుదల సరిగా లేదని అందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈదఫా నర్సరీలో సుమారు 10 లక్షల మొక్కలను పెంచాలని అంచనా ఉందని కమిషనర్ సూచించగా అందుకు అనువుగా చర్యలు చేపట్టినట్లు హెచ్ ఓ లు వివరించారు. ఈకార్య క్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ఈఈ మహేందర్, డీఈ రవికిరణ్, రంగా రావు, హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సీ, అశ్విని, ప్రవళిక అనూహ తదితరులు పాల్గొన్నారు.

- **దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే తెలిపారు. బుధవారం వరంగల్ స్టేషన్ రోడ్‌లో గల మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ గిర్మాజి పేటలో ఏర్పాటు చేసిన కాకతీయ టౌన్ వికలాంగుల సమాఖ్య ఏర్పాటు చేసిన నెలవారి సమావేశానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ దివ్యాంగులకు చెందిన సమస్యలు పరిష్కరానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపిన కమిషనర్ దివ్యంగులు నిర్వహిస్తున్న పుస్తకాన్ని (రిజిస్టర్)ను పరిశీలించారు. ఎవరైనా దివ్యాంగులు సంఘాలలో చేరకుంటే వారికి కూడా మెప్మా అధికారులు కొత్త సంఘాల ఏర్పాటుకు సహకరిస్తారని, దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన పథకాలను కార్పొరేషన్ తరఫున అమలు చేసేలా చూస్తామని, దివ్యంగులు ఎవరు నిరుత్సాహపడవద్దని సంకల్ప బలంతో ముందుకు సాగాలని కమిషనర్ సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, మెప్మా టీఎంసీ రమేష్, సీవో రాజ్ కుమార్, ఆర్‌పీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీసీలను 42 శాతం రిజర్వేషన్లు, చట్టబద్ధత కల్పిస్తామని నిండా ముంచిన రేవంత్ ప్రభుత్వం
- ప్రజా పాలన పథకాల పేరుతో ఒక గ్రామానికి ప్రాముఖ్యత పథకాలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ
- నాయకులు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ వర్గాలకు పక్కా రిజర్వేషన్లు పెంచి కల్పిస్తామని, చట్టబద్ధత కూడా కల్పిస్తామని కామారెడ్డి వేదిక ద్వారా నమ్మబలికిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే బీసీలకు చట్టబద్ధత కల్పించలేమని మాట మార్చేయడం సిగ్గుచేటని నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మండలంలోని బుధరావుపేట గ్రామంలో విలేకరులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి మాటలకే కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమితమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులది చిల్లర మాటలే అని విమర్శించారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సర్వేలన్నీ పక్కాగా ఒక పద్ధతిగా జరిగాయని తెలిపారు. జరిగిన సర్వేలన్ని ఆన్‌లైన్‌లో పొందుపరిచామని వారు తెలిపారు. స్థానిక ఎన్నికలలో సీట్ల కోసమే బీసీలను ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే రైతులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలను రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తానని బోగస్ మాటలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఇంతవరకు రైతులు బోనస్ కోసం ఎదురుచూసే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తూ కేవలం ప్రజా పాలనలో ఒక గ్రామానికి ప్రాముఖ్యత ఇచ్చి, ఒక గ్రామానికి పథకాలు అందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనితీరుకు స్థానిక ఎన్నికలలో నాయకులు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని వారు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల కోసం చేసే కుట్ర ప్రతిఒక్కరూ గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య మాజీ ఎంపీటీసీ షేక్ సుభాన్, బి.మౌలానా, కాస ప్రవీణ్, బుస అశోక్ లతోపాటు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



గంజాయి పట్టివేత..

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రంలో పోలీస్‌లు గంజాయి పట్టుకున్న ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళ్తే ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం మేరకు.. ఖమ్మం నుండి వరంగల్ వైపుకు వెళ్తున్న క్రమంలో రాయపర్తిలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి లభ్యమైనట్లు వివరించారు. సుమారు 2.5కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోగా దాని విలువ సుమారు రూ.66.750 ఉంటుందని తెలిపారు. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తి పేరు లాబ్ బిశ్వాస్, గ్రామం లచ్చిపేట, బూదన్ పల్లి తాలూకా, మల్కన్‌గిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రమని వివరాలు వెల్లడించారు. స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకొని మరిన్ని వివరాల కోసం విచారణ చేపడుతున్నట్లు చెప్పారు.

కస్టం మిల్లింగ్ బియ్యాన్ని సివిల్ సప్లై గోదాములకు సప్లై చేయాలి.

- అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి



నవతెలంగాణ-పర్వతగిరి

కస్టం మిల్లింగ్ బియ్యాన్ని సివిల్ సప్లై గోదాములకు వెంటనే సప్లై చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి సూచించారు. మండలంలోని ఏనుగల్లు మారుతీ రైస్ మిల్, విజయలక్ష్మి బిన్నీ రైస్ మిల్లు లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కస్టమ్ మిలింగ్ బియ్యంను వెంటనే సివిల్ సప్లై గోదాములకు సరఫరా చేయుటకు ఆదేశించాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి, సివిల్ సప్లై అధికారులు అయా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



ఏనుమాముల మార్కెట్‌లో.. అంబులెన్స్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల అంబులెన్స్ 108 సేవలను ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ రైతులు, వ్యాపారులు, గుమస్తాలు, హమాలీ, ఇతర కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మార్కెట్ కమిటీ వినతి మేరకు జిల్లా కలెక్టర్ సత్యశారద ప్రత్యేక చొరవతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు అంబులెన్స్ 108 సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్కెట్ యార్డులోని అందరూ అత్యవసర సేవలు వినియోగించుకోడానికి సెల్ 8712632400 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రేడ్-2 కార్యదర్శులు ఎస్.రాము, అంజిత్‌రావు సహాయ కార్యదర్శి రాజేందర్, కాటన్ సెక్షన్ కార్యదర్శి కట్కూరి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు, కర్షకులకు వ్యతిరేక బడ్జెట్

ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా ఉందని ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఈమేరకు బుధవారం వరంగల్ చౌరస్తాలో ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజాసంఘాల నాయకులు బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐసీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్రా ప్రతాప్, ఎఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరిలు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాలకు పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు మేలు చేసే విధంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా కార్మిక కర్షిక వ్యతిరేక బడ్జెట్‌ను ఉపసంహరించుకోవాలని లేనిఎడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీసీయూ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, చెన్నకేశవులు, జాన్‌పాల్ నాయకులు బాలరాజు, అంకటి శ్యామ్, రాఘవరెడ్డి, పద్మ యాదగిరి, కైలాసం, తదితరులు పాల్గొన్నారు.





వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధానిగా చేయాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్‌ను తెలంగాణ రాష్ట్ర రెండో రాజధానిగా శాసనసభలో తీర్మానం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం శివనగర్ లోని సీపీఐ కార్యాలయంలో తాళ్ల పెల్లి రమేశ్ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశాలకు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల విషయంలో ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనకకు అన్న రీతిలో అమలవుతుందన్నారు. తక్షణమే అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ పెంపు లాంటి హామీల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ సక్రమంగా కొనసాగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచుతూ చేసిన హామీ, ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్.కె బాష్మియా, పనాస ప్రసాద్ నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, అక్కనపల్లి రమేష్, గుంపల్లి మునీశ్వర్, గుండె బద్రి, సంఘి ఎలేందర్, ఓర్సు రాజు, ఎండీ. అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీ షాపును ప్రారంభించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ జ్యువెలరీ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేయగా షాప్ నిర్వాహకులు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఎర్రబెల్లి రిబ్బన్ కట్ చేసి జ్యువెలరీ షాపును ప్రారంభించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ మండల కేంద్రంలో బంగారం షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందు బాటులో బంగారం షాపు ఉండడం చాలా మంచిదన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేం దర్‌రావు, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ. నయీం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మీర్‌అహ్మద్ వలీకి సీపీ అభినందన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను పట్టు కోవడానికి సహకరిస్తున్న క్రైం వింగ్ కానిస్టేబుల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం, కొచ్చి, వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసపత్రాలు పంపించారు. వీటిని కమిషనరేట్లో సీపీ అంబర్ కిషోర్ ఝా బుధవారం అలీకి అందిజేశారు. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్లో క్రైం విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్‌లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబంధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు మహారాష్ట్ర కు మహిళా ముఠాగా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీసమాచారం అందించగా తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్కు తరలించారు. దీంతో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తోపాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు. కాగా, అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



హన్మకొండలో జరిగిన బీసీ గర్జనసభలో రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చట్ట రీత్యా చర్య తీసుకోవాలని మండలరెడ్డి సంఘం అధ్యక్షులు వీసం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో సీఐ చేరాలుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు వీసం కరుణాకర్ రెడ్డి, వెల్గాటి రాజిరెడ్డి, తోకల మధుకర్ రెడ్డి, విసం రాజిరెడ్డి, విసం అనిల్‌రెడ్డి, గంగుల రాజిరెడ్డి, ఇనుగాల రామ్ రెడ్డి, ఇన్గాల పెద్దిరెడ్డి, ఏడెల్లి రాజిరెడ్డి, గీదారాఘవరెడ్డి, చల్ల నరసింహారెడ్డి, వైద్యుల మల్లారెడ్డి, లోకనాథ్ రెడ్డి, సరోతం రెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలి



నవతెలంగాణ-సుబేదారి

జనాభాలో 56 శాతం ఉన్న బహుజనులకు విద్యా ఉద్యోగ రా జకీయ చట్టసభల్లో 56 శాతం రి జర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉ ప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి కోరారు. తొలుత హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన చేయడం ద్వారా మొ త్తం జనాభాలో బీసీ సమాజం 56శాతం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించ డం జరిగింది. 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని లేనియెడల బీసీ ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. బుధవారం హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించిన బీసీ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో సైతం యుద్ధ ప్రాతిపదికన జన గణనతో పాటు కులగణన చేపట్టి బీసీల యొక్క జనాభా తేల్చి ఆమేరకు రాజకీయ రంగంలో సంపదలో విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగా ల్లో భాగస్వామ్యం కల్పించాలన్నారు. బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. పార్లమెంటు,అసెంబ్లీ స్థానాలలో స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులలో 56శాతం వెనుకబడిన తరగతులకు కేటాయించాలని పాలకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం, ఉపాధ్యక్షులు గుంటి రాజేందర్,బీ కె ఎంయూ గౌరవ అధ్యక్షులు ఏదునూరి వెంకట్రాజం, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కే డల ప్రసాద్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, మోడెం రాజేందర్, నాంపల్లి లక్ష్మ య్య, నేదునూరి శ్రీనివాస్, నేదునూరి చేరాలు, ఎండి అంకుశావాలి నేదునూరి రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పి రైతులకు న్యాయం చేస్తామని చెప్పి మరి దాన్ని కొనుగోలు చేసి కొందరికి మాత్రమే బోనస్ డబ్బులు వేశారని మిగతా వారికి ఇప్పటివరకు బోనస్ డబ్బులు వేయక పోవడం బాధాకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ అని చెప్పి రూ.31 వేల కోట్లు రైతులకు మాఫీ చేసేది ఉండగా కేవలం రూ.21వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపు కుందని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి ఆకాంక్షలు లేకుండా వెంటనే మిగిలిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతులందరికీ వారు చెప్పిన విధంగా రైతు భరోసా డబ్బులు పూర్తిగా చెల్లించాలని కిషన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు. బుధవారం రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులచే, అక్రమంగా తాజా మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేశారు. అని మాజీ సర్పంచులు ఆరోపించారు. ఎన్నో ఇబ్బందులు పడి గ్రామాల్లో అభివద్ధి పనులు చేస్తే, బిల్లులు చెల్లించక ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సూరారం తాజా మాజీ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి, వీరణరాయణపూర్ తాజా మాజీ సర్పంచ్ చది రం వసంత నాగేశ్వర్, కోతులనడుమ తాజామాజీ సర్పంచ్ బోయినపల్లి రజి త దేవేందర్ రావు, శాంతినగర్ తాజా మాజీ సర్పంచ్ బాసాని మేరీ రాయపు రెడ్డి, ఇందిరా నగర్ తాజా మాజీ సర్పంచ్ కదారి రమాదేవి ప్రసాద్‌లను అరెస్ట్ చేశారు.

ప్రొఫెసర్ మల్లారెడ్డిని కలిసిన దేవేందర్ నాయక్

నవతెలంగాణ-శాయంపేట



కాకతీయ యూనివర్సిటీ ఓ ఎస్ డి ప్రొఫెసర్ మల్లారెడ్డిని హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ దేవేందర్ నాయక్ బుధవారం మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగ మల్లారెడ్డిని శాలువా తో సత్కరించారు. ఆయన వెంట డాక్టర్ కోర్ర రాజేందర్ డాక్టర్ గుగులోతు రాజన్న, డాక్టర్ లకావత్ సూర్యనారాయణ, రాజు ఉన్నారు.

అమరుల స్మారక స్మృతి కేంద్రంగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ ని కూడలి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్, తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాలతో కలిపి అమరుల స్మారక స్మృతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి మండల జేఏసీ చైర్మన్ దేగల సారయ్యలు అన్నారు అంబేద్కర్ విగ్రహం తెలంగాణ అమరుల స్మారక స్థూపాన్ని రోడ్డు వెడల్పులో తొలగించ వద్దంటూ భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. గతంలోని తొలగించ వద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరుల స్థూపాన్ని తొలగించేందుకు చర్యలు చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల బిక్షపతి చెప్పియాల ప్రకాష్ మాట్ల వెంకటస్వామి కుక్కముడి ప్రభుదాస్ కండే సుధాకర్ పెట్టెం కుమారస్వామి పచునూరి కర్ణాకర్ మాడుగుల సంపత్ తాళ్లపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

- బడ్జెట్‌ను నిరసిస్తూ అంబేడ్కర్ సెంటర్ వద్ద సంఘాల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్ర బడ్జెట్ కార్మిక కర్షక వ్యవసాయ కూలీలకు వ్యతిరేకమైనది 2025-26 బడ్జెట్ను నిరసిస్తూ హనుమకొండబుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద కార్మిక రైతుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ. ఉప్పలయ్య జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసుదేవ రెడ్డి, జి.రాములు, ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హంసారెడ్డి, ఏఐవైడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ప్రజల అవసరాలకు దారుణంగా ద్రోహం చేసింది. ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలు ఎదుర్కొంటున్న డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి, మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాలకుంగుబాటు వంటి కారణాల వల్ల మెజారిటీ వర్గాల చేతుల్లో కొనుగోలు శక్తికొరవడిన సమస్యలకు మూల కారణాన్ని పరిష్కరించడా నికి బదులుగా ఖర్చులు తగ్గిస్తూనే, అధిక ఆదాయాలు కలిగిన అతి తక్కువ మందికి పన్నుల్లో కోతలను ప్రకటించడం ద్వారాఆర్థిక వ్యవస్థను ఉత్తేజితపరచడానికి మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రయత్నించిందన్నారు.భారతదేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న నిస్సహాయ పరిస్థితులను ఆర్థిక సర్వే ఎత్తి చూపించిందని గత ఐదేళ్లుగా ఆదాయాల్లో తగ్గుదలను ప్రముఖంగా పేర్కొనగా ఈ బడ్జెట్ మాత్రం ప్రభుత్వ వ్యయాల్లో కోతలపై ప్రధానంగా దృష్టి పెట్టిందని వివరించారు.

మరోవైపు సంపన్నులకు రాయితీలు ఇవ్వడంపై కూడా దృష్టి సారించిందని దీనివల్ల భారతదేశంలో ఇప్పటికే వున్న అసమానతలు ఇంకా పెరుగుతాయి. సంపన్నులపై, బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు వేయడం, ఉపాధిని ఉత్పత్తి చేయడానికి దోహదపడేలా ప్రభుత్వ పెట్టుబడులను పెంచడం ద్వారా వనరులను సమీకరించడానికి, అలాగే మన ప్రజలకు కనీస వేతనాలకు హామీ కల్పించడానికి బదులుగా అందుకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడాన్ని ఎంచుకుంది. ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సంపన్నుల వల్ల మరింత పెద్ద మొత్తంలో సంపద పోగుపడాలని కోరుకుంటోంది.

ఇందుకోసం ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ వ్యయాలను కూడా వారి సేవలో వుంచుతోంది. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐని ప్రవేశపెట్టాలని ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది. అలాగే విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించాలని కూడా భావిస్తోంది. అందువల్ల ఇది సంపన్నుల కోసం సంపన్నులు రూపొందించిన బడ్జెట్ జీడీపీలో శాతంగా వ్యయాన్ని చూసినట్లైతే మరోసారి ఇది తగ్గనుంది. 2020-21 నుండి ప్రతి ఏటా ఇలా జరుగుతూనే వుంది. 2024-25లో వ్యయం 14.6శాతం వుండగా, 2025-26లో ఇది 14.2శాతానికి తగ్గింది. పైగా ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్న దానికి పూర్తి భిన్నంగా జరుగుతోందని బడ్జెట్ పత్రాలను బట్టి చూస్తే తెలుస్తోంది. వాస్తవానికి బడ్జెట్‌లో ఖర్చు చేస్తామని హామీ ఇచ్చిన దాని కన్నా దాదాపు లక్ష కోట్ల రూపాయిలు తక్కువగా గతేడాది ఖర్చు పెట్టారు.

బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాలతో పోలిస్తే, గతేడాది, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రూ.1,12,000కోట్ల మేరకు బదలాయింపు మొత్తాలను తగ్గించింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఇచ్చే నిధులను రూ.90వేల కోట్లు మేరకు తగ్గించగా, ఆర్థిక సంఘం, ఇతర బదలాయింపుల ద్వారా రావాల్సిన మొత్తాలను రూ.22వేల కోట్లు తగ్గించారు. ఆ రకంగా, సమాఖ్యవాదం సూత్రా లను నీరుగార్చడాన్ని, రాష్ట్రాల హక్కులపై దాడులు జరపడాన్ని బడ్జెట్ ప్రతిబింబించింది. వాస్తవానికి ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే ఈ కేటాయింపులు స్తంభించాయి. జీడీపీలో శాతంగా చూస్తే గతేడాది కన్నా తగ్గాయి

వ్యవసాయ రంగ దుస్థితిని పరిష్కరించడానికి, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి కీలకమైన అంశమైన రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, రైతు సంఘం కార్మిక నాయకులు, రజక కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివద్ధికి శాపం గా ఉన్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి అన్నారు మండలంలోని ముల్కనూర్‌లో సిఐటియు నాయకులు గుండేటి స్వామి అధ్యక్షతన సమావేశం బుధవారం జరిగింది ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్మిక, కర్షక, శ్రామిక ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నదన్నారు కార్పొరేట్ సంస్థలు నాయకులకు అనుకూలంగామధ్యతరగతి ఉద్యోగులను మభ్యపెట్టేలా ఉందన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు దోహదపడేలా ఉన్నదన్నారు కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రికి ఎకనామిక్ అడ్వైజర్ సూచించిన విధానాలను బడ్జెట్లో ప్రవేశ పెట్టలేదన్నారు ఉద్యోగులు కార్మికుల వేతనాలు పెరగకపోవడం ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడంతో స్థూల జాతీయ ఉత్పత్తి అంచనాలు భిన్నంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందన్నారు వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అంటూ బడ్జెట్ కేటాయించకపోవడం రైతులను మరోసారి మోసం చేయడమేనన్నారు.

భీమా రంగంలో ఎఫ్‌డిఐలు 74 శాతం నుండి 100శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనపరచడంలో కుట్రలో భాగమేనన్నారు బడ్జెట్ సవరణ చేసి తెలంగాణ లో కార్మిక కర్షక రైతు శ్రమజీవులకు అనుకూలంగా కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రమాదకర విధానాలతో రూపొందించిన బడ్జెట్ ను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లందుల ఐలయ్య జక్కుల రవీందర్ సిగసారపు సంపత్ గంగిరెడ్డి మల్లయ్య మాడుగుల హనుమంతు రాజ కొమురయ్య కుమారస్వామి కష్ణమూర్తి సతీష్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పై నిరసిస్తూ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కూలీలు బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కు వినతిపత్రం అందజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక చట్టాలను 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికుల పుట్టగొట్టాలని చూస్తున్నటువంటిది కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లను ఏప్రిల్ నుంచి అమలు చేయాలని చూస్తుంది దాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే రైతులకు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులకు అనుమతి లేకుండానే రైల్వే ట్రాకులను జాతీయ రహదారులకు జిల్లా రహదారులకు తమ భూములను లాక్కునే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చింది.

ఇప్పటికైనా చట్టాలను వెనక్కి తీసుకొని కార్మిక చట్టాలు అమలుపరచాలని వారికి 8 గంటల పని విధానాన్ని, పెన్షన్ విధానాన్ని ,పిఎఫ్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, హనుమకొండ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి , మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్పుల ధర్మరాజు , సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , బొక్క ఏలియా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ ఓషాపాక సందీప్ కుమార్, లంక దాసరి అశోక్ , కుక్కల మల్లయ్య ,బత్తిని సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ దర్మల రామ్మూర్తి , ఏ.ఎల్లస్వామి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలను సందర్శించిన చావ రవి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపో వడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఈ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్నిబిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెం.317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఒ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు.



సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, అన్నిజిల్లాలకు డీఈఒ, మండలాలకు ఎంఈఒ పోస్టులను మంజూరుచేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గత ఆరేళ్ళలో ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షుడు సిహెచ్.రవీందర్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కిరణ్ కుమార్, నాయకులు సదానందం, సదాశివరెడ్డి, లింగారావు, రాజేంద్రప్రసాద్, విద్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అక్రమం



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సచివాలయం ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేయడం అక్రమం అని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీకుమార్ అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ లు సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దీనిలో భాగంగా హసన్ పర్తి మండలానికి సర్పంచ్ లను హసన్ పర్తి పోలీస్ లు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో సీతంపేట గ్రామ మాజీ సర్పంచ్ జనగాం శరత్ కుమార్ ఉండగా, వీరికి బిఆర్ఎస్ నాయకులు బండి రజనీ కుమార్, నద్దునూరి నాగరాజు,చాతల్ల వేణుగోపాల్, బొల్లవేణి రాజు లు సంఘీభావం ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని వీడి,ఇప్పటికైనా పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్ధత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండం పట్ల ఈ రోజు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణదినంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మల్లు రవి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ఈవి శ్రీనివాస్ రావు ,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, పల్లకొండ సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసిన సీఎంకు కృతజ్ఞతలు : పెరుమాండ్ల

కాంగ్రెస్‌ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ మాదిగ నాయకులతో కలిసి హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మిఠాయిలు పంచుకొని డప్పు చప్పులతో సంబరాలు చేసుకున్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల మాదిగల కలను నెరవేర్చుతూ ఎస్సీవర్గీకరణపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు మాదిగ సామాజిక వర్గం తరఫున హదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం,

నడికూడ : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మలాహర్రావు, మాజీ జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, గోల్కొండ సదానందం, పాడి ప్రతాపరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, అప్పం కుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం నిన్న అసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్ధత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలపటం పట్ల బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఎం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, అధికార ప్రతినిధి ఎంఎ గఫూర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాలవాసు, బరుపట్లకిరీటి, మండల యువత అధ్యక్షులు తనుగుల సందీప్, మత్స్యశాఖ చైర్మన్ గుండె బోయిన బిక్షపతి, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల నాయకులు జయపాల్ రెడ్డి, అలువాల రవి, గుండె బోయినశ్యామ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకానికి ప్రత్యేక బస్సులు

భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ ఇందు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈనెల 7, 8, 9 తేదీల్లో కాళేశ్వరం దేవస్థానంలో జరిగే మహా కుంభాభిషేకానికి హనుమకొండ భూపాలపల్లి నుంచి ప్రత్యేకంగా బస్సులు నడిపిస్తున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ ఇందు తెలిపారు. బుధవారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ... కాళేశ్వరం ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్సులు నడిపిస్తామన్నారు. ఇప్పటికే నిత్యం పదుల సంఖ్యలో హనుమకొండ నుండి కాళేశ్వరం భూపాలపల్లి నుండి కాళేశ్వరం బస్సులు నడుస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్ 7382854256ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిత్రుని కుటుంబానికి యూత్ ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాజోజు మణికంఠ చారి మృతిచెందాడు. అతని మిత్రులు స్పందించి మణికంఠ కుటుంబానికి పస్రా బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.5500 ఆర్థిక సహాయంగా అందించారు. భవిష్యత్తులో కూడా మణికంఠ చారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. యూత్ చేసిన ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజు, పిట్టల అరుణ్, ఎస్.కె జానీ, పత్రి పూర్ణ, భరత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

'మహా కుంభాభిషేకం' విజయవంతం చేయాలి

• జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం దేవస్థానంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు సూచించారు. బుధవారం కాళేశ్వరం దేవస్థానంలో మహా కుంభాభిషేకం ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో అధికారులతో సమావేశమై మహా కుంభాభిషేకం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దాదాపు 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న కార్యక్రమమని చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కార్యక్రమం అన్నారు. భవిష్యత్తులో ఇతర దేవాలయాల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం ఉందని విజయవంతం చేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. దేవాలయ ప్రధాన గోపురం ముందు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రద్దీ నియంత్రణ, క్యూ పాటించడానికి వీలుగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాలయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ సుమలత, డీపీఓ నారాయణరావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ శ్రీనివాస్, కాటారం డీఎస్పీ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మహదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై థామస్ రెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి శర్మ, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

• ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ -తాడ్వాయి

గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన 'కొండపర్తి' అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం గవర్నర్ విష్ణుదేవ్, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, ప్రైవేట్ సెక్రెటరీ పవన్ సింగ్‌తో కలిసి తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను జిల్లా కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్, అంగన్‌వాడీ భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో 79 బీపీఎల్ గృహాలు ఉన్నాయని, 370మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యవసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయశాఖ అధికారి సురేష్‌కుమార్, తహసీల్దార్, ఎంపీడీఓ సుమన వాణి, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనం పోతురాజు వేడుకలు

• గంధమాల వంశస్తుల ఇంటి నుండి ఘటంకుండ



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో సమ్మక్క- సారలమ్మ వనదేవతల జాతర ముందు బుధవారం రోజున గుడి మెలిగే (మండమెలిగే) పండుగ నాడు మేడారం పరిసర గ్రామాలైన పడిగాపురం, ఎల్బాక గ్రామాల్లో వనదేవత సమ్మక్క సోదరుడైన "వనం పోతురాజు" పండుగ ఘనంగా నిర్వహించారు. మినీ జాతరలో సందర్భంగా వనం గుట్ట నుండి "వనం పోతురాజు" ముందు గద్దల పైకి ప్రతిష్టించిన అనంతరం, తర్వాత సమ్మక్క-సారలమ్మ వనదేవతల మినీ జాతర నిర్వహిస్తారు. మండ మెలిగే రోజు ఉదయం వనం పోతురాజు పూజారులు ఉదయమే తలంటు స్నానాలు ఆచరించి, "ఎలుబాక"లోనే గంధమాల శ్రీను గౌడ్ కుటుంబం నుండి ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం, నృత్యాలతో "ఘటం కుండను" పూజారులు తీసుకొచ్చి గద్దెల వద్దకు తరలించారు. పూజార్లు వనదేవతలకు నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంధమాల వంశీయులు శంకరయ్య, వారి కుటుంబం, గందమాల శ్రీను కుటుంబం, వనం పోతురాజు పూజారులు ఖాయం ఎల్లయ్య, కాక లింగయ్య, చాప బాబు దొర, తోలెం కృష్ణ, చాప నాగయ్య తోలెం సారయ్య, మాజీ సర్పంచ్ తోలెం సమ్మయ్య గ్రామ పెద్దలు యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జిల్లాలో కాటారం, భూపాలపల్లి సబ్ డివిజన్ల పరిధి పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికకు 215 మంది పురుషులు, 114మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వారి కోసం భూపాలపల్లి, మొగుల్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి గోరిలల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాటారం డివిజన్ పరిధి ఉపాధ్యాయ శాసనమండలిలో 64 మంది పురుషులు, 19 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు, కాటారం, పలిమెలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికల్లో 1734మంది. పురుషులు, 749మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, కాటారం, పలిమేలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ అయిందని ఫిబ్రవరి 10వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉప సంహరణకు ఫిబ్రవరి 13 వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈనెల 10వ తేదీన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా అందజేస్తామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ, మంథని నియోజకవర్గ పరిధి మండలాలకు కాటారం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

విధుల నిర్వహణలో ప్రజల మన్ననలను పొందాలి



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగుల బాధ్యత అ త్యంత కీలకమని, విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4 ద్వారా ఎంపికై కలెక్టరేట్‌లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న జూని యర్ సహాయకులతో ముకాముఖీ అయ్యారు. ముందుగా గ్రూప్ 4 ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల అభినందించారు. విధులను నిష్పక్ష పాతంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉ న్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ బాబా, నవీన్ పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ముమ్మరం



నవతెలంగాణ-మహదేవపూర్

కుంభాభిషేకం-2025 పురస్కరించుకొని గోదావరి మెయిన్ ఘాట్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఏ ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, సమ్మయ్య, మంజూర్ కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

గణపురం వైద్యాధికారి డాక్టర్ అనూష



నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల పరిశుభ్రత పాటించాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గర్ల్ చైల్డ్ సాధికారత క్లబ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత, హ్యాండ్‌వాష్ పద్ధతులు, దాని ప్రాముఖ్యత, అలాగే కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఏఎన్ఎం వినోద. ఆశ సుమలత తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు : ఐబీ ఈఈ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెరువులు కుంటలలో నుండి అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఐబీ ఈఈ బసవ ప్రసాద్, ఏఈ సమ్మరావు అన్నారు. బుధవారం తెల్లవారుజామున మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి సింగరేణి 1000 క్వార్టర్ల సమీపంలోని కర్నాలకుంటలో నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న పాముకుంట్ల సమ్మయ్య అనే వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా జెసిబి లతో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



నష్టపరిహారం గౌడ సొసైటీలకే ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్న సందర్భంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలలో వేలాది తాటి చెట్లు నేలమట్టం అయిపోతున్నాయని, శాశ్వత జీవనోపాధి కోల్పోతున్న గౌడన్నలకు ప్రభుత్వం నుంచి అందించే నష్టపరిహారాన్ని ఆయా సొసైటీలకు అందించాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు, సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే దాని ప్రతిని ఎక్సైజ్ సెక్షన్ ఆఫీసులో అందజేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, జై గౌడ ఉద్యమ జిల్లా అధ్యక్షులు బొమ్మ శంకర్ గౌడ్, నవాబుపేటగౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు రాజయ్యగౌడ్, కసగాని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అబాకస్‌లో సత్తా చాటిన బిట్స్ విద్యార్థులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నర్సంపేట బ్రెయిన్ లీ అకాడమీ నిర్వహించిన జోనల్‌స్థాయి అబాకస్ పోటీలలో స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని బుధవారం ప్రిన్సిపాల్ ఎస్ రాజేష్‌కుమార్ తెలిపారు. జోనల్ స్థాయిలో 3వ తరగతి నేహాన్సీరావు రెండవ స్థానం, 2వ తరగతి సహది నాలుగవ స్థానం, 4వ తరగతి ధతిపర్ణిక ఐదవ స్థానంలో నిలిచి బహుమతులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు జోనల్ స్థాయిలో బహుమతులు గెలుపొందడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని పరశురాంపల్లి ఓసిత్రీ జంక్షన్ వద్ద బుధవారం ట్రాక్టర్ బోల్తా పడి కంచరి వీరన్న (45) అనే డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకెళ్తే... రవినగర్ గ్రామానికి చెందిన వీరన్న ఓసి త్రీలో కాంట్రాక్ట్ పనికి ఒక్కరోజు డ్రైవర్ గా కూలికి వెళ్ళాడు. అక్కడ పనులు ముగించుకుని ట్రాక్టర్‌లో నలుగురు కూలీలను ఎక్కించుకొని ఇంటికి వస్తుండగా పరశురాంపల్లి జంక్షన్ వద్ద ఫిట్స్ వచ్చింది. దీంతో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న నలుగురు కేకలు వేస్తూ ట్రాక్టర్ దునికారు. ట్రాక్టర్ అదుపుతప్పి కింద పడడంతో వీరన్న అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నేడు బస్సు యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలంటూ నేడు టీవీఏసి జేసీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కేటీపీపీ జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు, కన్వీనర్ బీరెల్లి రాజు తెలిపారు. బుధవారం కెటిపిపిలో ఆర్టిజన్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఆర్టిజన కార్మికులను విద్యుత్ కన్వర్షన్ చేయాలంటూ హనుమకొండ నక్కలగుట్ట లోని విద్యుత్ ఎస్ఈ ఆఫీస్ వద్ద తలపెట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఐదు నెలలుగా ఆర్టిజన్ కార్మికులకు విద్య అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఆర్టిజన కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు చిలువేరు మల్లయ్య, మామిళ్ల నాగరాజు, కోల శ్యామ్, ఇనగాల కుమారు కోశాధికారి, గడదేశి మనీ రత్నం, బొమ్మకంటి రాజేందర్, బానోత్ నరసింహ, ధర్మారావు కిరణ్ రెడ్డి, మహేందర్, శంకర్ రమేష్, వినోద్, వేణు, తిరుపతి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలపై భారాలు పెంచేలా... కేంద్ర బడ్జెట్

• వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ



నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెట్టుబడుదారులకు పెద్ద మొత్తంలో లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ రైతులకు ఒక్క రూపాయి కూడా రుణం మాఫీ చేయకుండా పేదలపై భారాలు పెంచేలా ఉన్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండిగపూర్ పాష, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు రత్నం ప్రవీణ్, తోకల రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోవడం కారణంగా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలు వస్తున్నాయని, ప్రజల డిమాండ్ పరిష్కరించకుండా సంపన్నులకు మరిన్ని రాయితులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కార్మిక కర్షక లోకానికి కోతలు పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రైవేటు పెట్టుబడులను పెంపొందించి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడం, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడం సరికాదని అన్నారు. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం దాని అనుబంధ కార్యకలాపాలు, విద్యా, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి రంగాలపై పెట్టే ఖర్చు గతేడాది కంటే తగ్గిపోయిందని విమర్శించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం, వేతనాలు పెంచే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీకి కేటాయింపులు 86 వేల కోట్ల వద్దే నిలిచిపోయిందన్నారు. 12 లక్షలకు ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఒక వర్గాన్ని ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంత రైతాంగానికి కనీస మద్దతు ధర దేశవ్యాప్తంగా రుణమాఫీ చేయాలని పోరాటాలు చేస్తున్నా బడ్జెట్‌లో ఎలాంటి హామీ ఇవ్వడం లేదని వాపోయారు. రాబోయే రోజుల్లో హక్కుల సాధనకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కలువల రవీందర్, లక్ష్మణ్, చంటి, ప్రియదర్శిని, భరత్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



• బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,
జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు

గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి, స్థానిక సంస్థలను, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి, పాత బిల్లులను చెల్లించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీ వేదికగా సమస్యలను చెప్పుకోవ డాని కి హైదారాబాద్ వెళ్తున్న క్రమంలో వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొట్టమొదటి సీఎం కేసీఆర్ దృఢ సంకల్పంతో 500 జనాభా పైబడిన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తిస్తూ తండాలలో గూడాలలో వారిదే స్వయం పరిపాలన చేసుకునే విధంగా 12768 గ్రామ పంచాయతీలకు 223 నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్లు ఇలా అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ఆయా గ్రామాలలో మాజీ సర్పంచులకు నేడు అభివృద్ధి పనుల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ బిల్లులు ఇవ్వడం లేదన్నారు. సర్పంచులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని కోరారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాజీ సర్పంచులు భూక్య పాప పవన్ కుమార్, గూగులోత్ తిరుపతి, రూప్సింగ్, రాములు, మాలోత్ రవీందర్, ఉన్నారు.



అక్రమంగా మట్టి తరలింపు... అడ్డుకున్న సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

వాజేడు నుండి ఏటూరునాగారం ఇసుక ర్యాంప్‌కు అక్రమంగా మట్టి తరలిస్తుండగా బుధవారం సీపీఐ(ఎం) నాయకులు అడ్డుకున్నారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ.. గుత్తేదరు అనుమతులు ఒకచోట తీసుకొని మరోచోట తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 2/6,14/3,34/2,2/5,1/4లో 5.36గుంటల భూమిలో అనుమతులకు దరఖాస్తు చేయగా ప్రభుత్వ భూమి పట్టా భూమిగా సర్వేలో చూపించి రెవెన్యూ అధికారులు అనుమతులివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఏజెన్సీ లో 1/70, పీసా చట్టాలు ఉన్నప్పటికీ వాటికీ అమలు చేయాల్సిన అధికారులు అవినీతిపరులకు వత్తాసు పలకడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జెజ్జరి దామోదర్, గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, పూనెం కృష్ణబాబు, తోలేం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాలకు సమాన వాటా కాంగ్రెస్ లక్ష్యం

• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలకు సమాన ప్రాతిని ధ్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవ రణ వద్ద ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబో యిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేకం మహోత్సవ కార్యక మానికి ఆయన హాజరై మాట్లాడారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కులగణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 46.25% వాటాను కల్పించారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రాలన ఆదర్శ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు : చిట్టిమల్ల సమ్మయ్య



నవతెలంగాణ-మంగపేట

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ చేపట్టబోయే ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమానికి అడ్డుకోవ డంలో భాగంగా పోలీసులు తమను ముందస్తుగా అరెస్టు చేయడం సమంజసం కాదని తెలంగాణ మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డారు. తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయాలనే నిశ్చయించుకున్న తమను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నాడు. దళితుల అభివృద్ధి కోసం ఐక్యత కోసం 20శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశాడు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కర్రి శ్యాంబాబు, జానపట్ల జయరాజు కర్రి శ్రీను, బియ్యం శ్రీను, కూకట్ల శ్రీను, తదితరులు ఉన్నారు.

కొండాయిలో ఘనంగా గుడిమెలిగే పండుగ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని కొండాయిలో కొలువై ఉన్న గోవిందరాజులు, నాగులమ్మ గుడి, దొడ్లలోని సారలమ్మ గుడిలో గుడిమెలిగే పండుగ పూజలు ఘనంగా మొదలయ్యాయి. పూజారులు దబ్బగట్ల గోవర్ధన్, జనార్ధన్, కాక వెంకటేశ్వర్లు పూజలు నిర్వహించారు. ఈనెల 12 నుంచి మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర ప్రారంభం కానుంది. ఈ మేరకు వారం రోజుల ముందుగానే గుడిమె లిగే పూజ కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం గుడి లోని పూజా సామాగ్రి అంతా శుభ్రం చేసి, గుడిని శుద్ధి చేసి అలంకరించారు. నాగులమ్మ ఆలయంలోని పసిడికుండలను అలంకరించారు. ఇంటి ఆడబిడ్డలు వచ్చి దీపాలను వెలిగించి పూజలు చేశారు. దీంతో కొండాయి, దొడ్ల గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో రఘు, రాజారాం, విష్ణు, సదానందం, నాగేశ్వర్‌రావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెవెన్యూ, జాతీయ రహదారులు, నీటి పారుదల శాఖ అధికారులతో ఆయా పెండింగ్ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ, నవాబుపేట రిజర్వాయర్, జాతీయ రహదారుల పెండింగ్ పనులు, తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, సర్వే %డ% లాండ్ రికార్డ్స్ ఏడీ మన్యంకొండ, ఎస్ఈలు, ఏఈలు, డీఈలు, ఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

అధునాతన వైద్య సేవలు గ్రామాలకు చేరాలి

- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



నవతెలంగాణ-పాలకుర్తి

అదనాతన వైద్య సేవలు గ్రామీణ ప్రాంత ప్రజల దరి చేరేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులో గల బంజారాహిల్స్‌లో నూతనంగా ప్రారంభమైన రెనోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ అండ్ రోబోటిక్స్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆసుపత్రి సౌకర్యాలు, రోబోటిక్ సర్జరీ టెక్నాలజీ గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ యూనిట్ ద్వారా ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. అదనాతన వైద్య సేవల పట్ల విస్తతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి

సీనియర్ విభాగంలో నిర్వహించే సాఫ్బల్ రాష్ట్రస్థాయి పోటీలకు పాలకుర్తి మండలంలోని క్రీడాకారులు ఎంపికయ్యారని జనగామ జిల్లా సాఫ్ట్ బల్ అసోసియేషన్ బాధ్యులు ఎన్ భరత్, కొండ రవి లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ జనవరి 31న జనగామలో గల ప్రెసిడెంట్ ఇనిస్బూట్ ఆఫ్ హైస్కూల్ గ్రౌండ్ లో సీనియర్ విభాగంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న చెన్నూరు గ్రామానికి చెందిన బాల బోయిన సందీప్, పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల రఘు, ఈరవెన్ను గ్రామానికి చెందిన కొంత కుమారులు ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండల కేంద్రం లోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ గుడి అభివద్ధి కోసం నర్మెట ముదిరాజ్ సంఘము నాయకులు, 30,016 రు చౌదరి నర్సారావు రాజస్థాన్ హెూటల్ రూ.16,016, రామిని నర్సింహ రెడ్డి గ రూ. 11,116 రు బొక్క సంపత్ కుమార్ రూ.10,116 ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహ రెడ్డి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగ ఆలయ కార్యదర్శి జంగిటి ఆంజనేయులు, ముదిరాజ్ అధ్యక్షలు పులి మధుసూదన్,బండి సిద్దులు,పులి ఉపేందర్, కనుకయ్య, బోయిని లింగమూర్తి,పండుగ రాజారామ్,గొడుగు రవి,రొయ్యల కరుణాకర్, బండి కరుణాకర్, నాగరాజు,రొయ్యల నాగరాజు, రాజు, గొట్టే రాజశేఖర్, బండి కర్ణాకర్, అరె ప్రవీణ్, బండి అశోక్, పిన్నింటి రాజు,ప్రజ్ఞాపురం మల్లేశం, శ్రీధర్, కల్లూరి గణేష్, కొండా బాలయ్య, బత్తుల కరుణాకర్, అజయ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చుపహడ్ గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయరపూ చెంద్రయ్య బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి పూలదండ వేసి 5000 రు ఆర్థిక సాయం చేసిన జనగామ జిల్లా యూత్ కాంగ్రేస్ కార్యదర్శి పరిధుల లింగరాజు గౌడ్, అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ బుర్రరాజు గౌడ్, నాగపూరి బాలరాజు గౌడ్, చింతకింది ప్రవిన్,రాయరపూ కొమురయ్య,రాయరపూ నర్సయ్య,రాయరాపూ నాగరాజు,రాయరపూ నరేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని పరామర్శించారు.

ఎమ్మెల్యే శ్రీహరి చిత్ర పటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్‌లో జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు, రామచంద్రగూడెం అధ్యక్షులు సాయిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ ప్రజలకు చిరకాల కోరిక అయిన జనగాం - జీడికల్ డబుల్ లేన్ బిటి రోడ్డు పనులకు గాను నియోజకవర్గ అభివద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో మెయింటెనెన్స్ రూరల్ రోడ్స్ గ్రాంట్స్ కింద 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించారని మా గ్రామాల ప్రజానిక పక్షాన కృతజ్ఞతలు తెలిపి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు పేల్చి స్వీట్స్ పంచడం జరిగింది. దీనికి కృషి చేసిన మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు, తాజా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కి , జిల్లా నాయకులకు మండల నాయకులకు మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడికల్, రామచంద్రగూడెం గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-జనగామ

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి కూలీలకు, కార్మికులకు కర్షకులకు వ్యతిరేకంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగాపురం మహేందర్ సింగారపు రమేష్ లు విమర్శించారు. ప్రజా, ప్రజా కార్మిక, ఉపాధి కూలీల వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు. కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారని విమర్శించారు. బిజెపి మతోన్మాద ఆర్థిక దివాలకోరు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో సంపద సష్టించే ఉపాధి హామీ కార్మికులు కర్షకులు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటు అన్నారు.ఈ బడ్జెట్ దేశంలో పేదరికం, నిరుద్యోగం, సామాన్యులపై ధరల భారం పెరిగేవిధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాబోయే కాలంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు రైతులు పేద ప్రజలు పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోసంగి శంకరయ్య, ఇంజ ఎల్లయ్య, నాగారపు ఉప్పలయ్య, పాలమాకుల రవి, కోరుకొప్పుల యాకన్న, రాములు, స్వరూప, మాధవి, కుమ్మెర సుధా, ఐలాపురం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు, అంగన్వాడీ కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి నులిపురుగుల మాత్రల పంపిణీ పట్ల అవగాహన కల్పించారు.

గర్భకోశ వ్యాధి నివారణకు ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-పాలకుర్తి

పశువులకు, పాడి గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెన్నూరు పశువైద్యాధికారిణి గూడూరు రమ్య తెలిపారు. బుధవారం మండలంలోని మైలారంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధి, గాలి కుంటూ వ్యాధి నివారణకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పాలకుర్తి పశు వైద్యాధికారి దేవి రెడ్డి అశోక్ రెడ్డితో కలిసి పశువులకు, పాడి గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు రమ్య, అశోక్ రెడ్డి లు మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు, పాడి గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 68 పశువులకు, పాడి గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఉచిత పశు వైద్య శిబిరంలో జె వి.ఓ. శివప్రసాద్,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు, చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఏనుగు వెంకటయ్య ,ఆంజనేయులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలి

- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బుధవారం, జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన వీఓఏలు, డీపీఎంలతో రుణాల రికవరీ, అందుకోసం జిల్లాకు కేటాయించిన సమాచార సంక్షిప్త పరికారాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాకు రానున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో స్త్రీనిధి రుణాల రికవరీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆ రుణాల రికవరీ శాతాన్ని మరింతగా పెంచాలని సూచించారు. అలాగే రుణాల విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఈ సమాచార సంక్షిప్త పరికరాలద్వారా పూర్తివివరాలను నిశితంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వీటిని ఉపయోగించాలని తెలిపారు. అనంతరం ఈ పరికరాలను వీఓఏలకు కలెక్టర్ పంపిణీ చేశారు.అంతకుముందు ఈ పరికరాల వినియోగంపై క్షుణ్ణంగా వీఓఏలకు శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి కపారాణి, స్త్రీనిధి ఆర్ఎం నిర్మల, డీపీఎంలు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు అర్హులకు మంజూరయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామాలలో స్వీకరించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 దరఖాస్తులను పక్కాగా పర్యవేక్షణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణపై జిల్లా అదనపు కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ మార్గ దర్శకాలను హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓ లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఎల్-1నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని, ఎల్-2 నివేదికలోఇంటి స్థలం లేనివారి లబ్దిదారుల పేర్లు తీసుకోవాలన్నారు. అర్హులుకాని వారుఎల్-3 నివేదికలో నమోదు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్దిదారులలో అర్హులైన వారి పేర్లు ఎల్-3లో ఉంటే ఎల్-1లోకి తీసుకోవాలని సూచించారు. బ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించాలన్నారు. అనర్హులకు మంజూరు జరిగితే భాద్యులు అవుతారన్నారు. ఇందిరమ్మ ఇల్లు 600శాతం కన్నా ఎక్కువ కాకుండా, 400శాతం తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. అంగన్ వాడి, ఆశ వంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులేనని తెలియజేసారు. గతంలో మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించుకునేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు, అదనంగా పెంచుకునేందుకు, ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు. అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఒక లక్ష 43వేల187 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఆ గ్రామంలో స్వీకరించిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దరఖాస్తులలో అర్హులైన వారు ఉంటే ఎల్3 నుండి ఎల్1 లో చేర్చాలన్నారు. ఫిబ్రవరి 20వ తేదీలోగా జిల్లాలో అన్ని గ్రామాలలో దరఖాస్తుల పరిశీలన చేపట్టి వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పి.డి.మాత నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డి.ఈ.లు బజరంగ్ లాల్ సాయిరాం రెడ్డి చంద్రశేఖర్, ఎంపీడీఓ లు,తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) పింకేష్ కుమార్ అధికారులతో మాట్లాడుతూ...

నిరుద్యోగ సమస్యను పరిష్కరించే బడ్జెట్‌గా మార్చాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ను ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ గా మార్చి ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో నెహ్రు పార్క్ సెంటర్ లో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కనకరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల మీద భారాలు మోపిందని విమర్శించారు. దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ గద్దలకు దోచిపెట్టే విధంగా ఉందని అన్నారు.ఓట్లువేసిన ప్రజలను మరిచి దేశాన్ని దోచుకునే దోపిడిదారులకు రాయితీలు ఇవ్వడం సరైన కాదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు గిట్టుబాటు ధర ఊసేలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు ఈ బడ్జెట్‌లో లేవన్నారు. విద్య, వైద్యం, గాలికి వదిలేశారని ఆరోపించారు. అసంఘటితరంగ కార్మికులను ఆదుకునే విధంగా బడ్జెట్ పొందించలేదన్నారు. అలాగే దళిత గిరిజనులకు కేటాయింపులు లేవన్నారు.మహిళల రక్షణకు కావలసిన బడ్జెట్ లేదన్నారు. వత్తుల ఆధునికరణకు ఈ బడ్జెట్లో సరైన ప్రతిపాదనలు చేయలేదన్నారు. ముఖ్యంగా 140కోట్ల భారతీయులకు ఉపయోగపడే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి ప్రణాళిక లేదని విమర్శించారు. ఎన్నికల కోసం బీహార్ రాష్ట్రానికి నిధులు ఎక్కువ ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా మరోసారి అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో సవరణ చేసి ప్రజా ఉపయోగకరంగా ఉండేవిధంగా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద, గోపిజోగు ప్రకాష్, సుంచు విజేందర్, ఉపేందర్, బోడ నరేందర్, అజారుద్దీన్, లింగం, వెంకట మల్లయ్య, బాల మణి, ధర్మ బిక్షం, సౌందర్య, సుధాకర్, మైవెల్లి,రజిత జ్యోతి,మమత, రేణుక పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా, ఉపాధి హామీకి లింకు పెట్టరాదు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన మహిళలందరికీ ఆత్మీయ భరోసా కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక ఆత్మీయ భరోసా కు ఉపాధి హామీ కి లింకుపెట్టి ఉపాధి హామీకూలి పనికి పోయినవారికి మాత్రమే పథకం వర్తిస్తుంది అనడం సరి అయినది కాదని ఇటువంటి అంశాలను లింకు పెట్టకుండ ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఆత్మీయ భరోసా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం పాలకుర్తి శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచినప్పటికీ పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లకు సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఇండ్ల లబ్ధిదారుల సర్వే పారదర్శంగా జరగలేదని వాస్తవ లబ్ధిదారులను గుర్తించలేక పోయారన్నారు. పాత పెన్షన్ పెంపు లేకపోగా కొత్త పెన్షన్ ఊసులేదని , ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు 100 రోజుల్లో పూర్తి చేస్తామని ,ఇప్పటికీ అమలు చేయలేక పోవడం ప్రభుత్వ అసమార్థతనానికి నిదర్శనం అన్నారు. మహిళలకు ఇస్తామన్న ఆత్మీయ భరోసా పథకం వాస్తవ లబ్ధిదారులకు చేరే విధంగా కషి జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి విగ్నేష్, చందు, సిహెచ్ రాజు, ఎం. సాయి కిరణ్, పి. అజిత్, జి. అనిల్, రాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాలను తెరిపించాలి



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో మూసివేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిపించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూరైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానికిఉందన్నారు. జిల్లాలో సీసీఐ కొనుగోలులను పూర్తిగా మూసివేశారన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే వాటిని తెరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 15 కాటన్ జిన్నింగ్ మిల్లులలో రైతులు తీసుకువస్తున్న ప్రత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీని ద్వారా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెరిగిపోయి అమ్మిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు.

జిల్లాలోని సిసిఐ కేంద్రాలను తెరిపించేందుకు కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. లేకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

జాతర ఏర్పాట్లపై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ రసింహ ఆలయ ఉత్సవాల ఏర్పాటు ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. బుధవారం ఆలయ ఏర్పాట్ల పట్ల ఆలయ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలు ఉన్న ప్రదేశాలను గుర్తించాలన్నారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ అధికారులు పోలీసులకు సహకరించి సమన్వయంతో పనిచేసేందుకు దోహదపడాలన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులరద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెం డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. నిన్న నిర్వహించిన మాక్ టెస్ట్ లోని గణితం సబ్జెక్టులో వచ్చిన మార్కుల గురించి, ఎఫ్ఏ-2, ఎస్ఏ-2 మార్కుల గురించి తెలుసుకొని, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా? వాటిలో ఏ ఏ సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు? అని ఆరా తీశారు. ఈ క్రమంలో గణితంలోని వివిధ అంశాలపై క్షుప్తంగా సాధన చేయించాలని, హిందీ, సంఘీకం సబ్జెక్టులు, అలాగే వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా విద్యార్థినులకు సూచిస్తూ.. వచ్చే పది ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచిగా నిద్రించాలని, సమయానికి ఆహారాన్ని తీసుకోవాలని, బలవర్ధకంగా ఉండాలని, తద్వారా చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలో ఫిర్యాదు పెట్టెను ఏర్పాటు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జీసీడీఓ గౌసియా బేగం, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తను పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

పొచ్చన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిదే మల్లేషం తండ్రి పరిదే కొమురయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబంని జనగామ జిల్లా రైతు బందు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు కాసాని మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, నరేడ్ల బల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు, గూడా సిద్దరెడ్డి, మామిడాల లావణ్య ఐలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, నాయకులు ఫిరోజ్, జూకంటి కిష్టయ్య, చింతపండు బాలకష్ణ, గంధమల్ల నరేందర్, రాగి బుచ్చిరెడ్డి, తుప్పతి భాస్కర్, వల్లపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పరామర్శించడం జరిగింది.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తదుపరి అందరి కలయికతో ప్రత్యేక సమ్మేళనం జరుపుకున్నారు. బుధవారం చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2004 2005 సంవత్సరం 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ మేరకు పూర్వ ఉపాధ్యాయులను ఆత్మీయ పిలుపుతో పలకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్వోత్తమ్ రెడ్డి వెంకట్ రెడ్డి హరి శంకర్ మోహన్ సుధాకర్ రెడ్డి శాంత మణి ఇతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చు పహాడ్ గ్రామనికి చెందిన రాయారపు చంద్రయ్య బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించిగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ నర్మెట్ట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కొంపల్లి రాజు నర్మెట్ట మండలం సంయుక్త కార్యదర్శి గుండేటి రాజశేఖర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాయరపు సత్యనారాయణ సీనియర్ నాయకులు భాస్కుల రాజ్ కుమార్ నాగపురి రాజు మామిడాల వెంకట నరసయ్య మండల నాయకులు కొంపల్లి రాజేష్ రాయారపు నాగరాజు , లింగాల కనక స్వామి తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి కోడువాటూర్ క్లస్టర్ ఇన్చార్జులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మసూద్ దయాకర్ లో అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలం లోని కోడువటూర్, కేసిరెడ్డిపల్లిలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్నహాక సమావేశాని ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మసూద్ దయాకర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మన పార్టీ బలోపేతానికి కషి చేయాలి.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కషి చేయాలని తెలిపారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన మొగిలి పాక మల్లేశం అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందగా మాజీ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, పట్టపురి సంతోష్ మృతుని కుటుంబానికి బుధవారం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మతుని కుటుంబానికి ప్రాగాడ సంతాప్తాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహం మన, పట్టపురి నాగేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కార్మిక వర్గాల సంక్షేమం కోసం కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐసీసీటియు నాయకులు జి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం ప ట్రేడ్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈనెల 9న వరంగల్లో రాష్ట్ర ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం మహాసభలో చర్చిస్తామని అన్నారు. ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కాట శ్రీనివాస్ ,కొనకటి కలింగరాజులను మండల మహాసభలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా బొమ్మిశెట్టి సోమనర్సయ్య, ఉపాధ్యక్షులుగా రాజ్ మహమ్మద్, వంగా అశోక్, సహాయ కార్యదర్శులుగా మునిగే అశోక్, తూటి రంజాన్, కోశాధికారిగా చెరుపెల్లి అఖిల్, గౌరవ సలహాదారులుగా వల్లపు యాదగిరి, గాయాల బాబు, జీడి సోమయ్యలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



గాడిపెల్లి ప్రమీలకు మాతృవియోగం

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 30 వార్డులోని హెూలీయ దాసరి బజార్‌లో నివాసముంటున్న సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు గాడి పెల్లి ప్రమీల మాతృమూర్తి పల్లె అనసూర్య మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో హార్ట్‌స్ట్రోక్‌తో మరణించారు. విషయం తెలిసిన వెంటనే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ బుధవారం ఉదయం పల్లె అనసూర్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీతో ఆకుటుంబ సభ్యులకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, పల్లె అనసూర్య తన పెద్ద కూతురు గాడిపెల్లి ప్రమీలను, వారి యొక్క అల్లుడు అమరజీవి గాడిపెల్లి వెంకన్నలను సీపీఐ(ఎం) పార్టీ జిల్లా స్థాయి నాయకులుగా చేయుటలో అనసూర్య పాత్ర ఎంతో గొప్పదని, ప్రమీల కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబ బాధ్యతలు మీద వేసుకొని ప్రమీలని ఉద్యమాల వైపు నడిపించారని,అనసూర్య చేసిన త్యాగం మరువలేనిదన్నారు. నివాళులు అర్పించి, సానుభూతిని వ్యక్తపరిచిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు సూర్ణపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ కుమ్మరి కుంట్ల నాగన్న, గుమ్మడూరు శాఖ కార్యదర్శి బేతమల విజయ, వన్ టౌన్ ఏరియా కమిటీ సభ్యులు వీరనేని సుధాకర్, సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు మట్టే శేఖర్, పూల ఉపేందర్, వేమూరి సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఐ(ఎం) రాస్తారోకో

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల:



కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ డోర్నకల్ మండల కేంద్రంలో గాంధీ సెంటర్‌లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల జిల్లా నాయకులు బొమ్మన అశోకుమార్, ఉప్పనపల్లి శ్రీనివాస్, బొబ్బ వెంకటరెడ్డి, దాసరి మల్లేశం, పెంటిక వెంకట్రాములు, ఎండీ.నవాబ్, బద్దెల వెంకటేశ్వర్లు, జేవీఆర్, రాజేందర్, జి.రవి, పి.శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ నిర్మాణానికి కృషి

- ఎస్ఈ నరేష్

నవతెలంగాణ-మరిపెడ



సోలార్ విద్యుత్తు నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, రూ.రెండు నుండి మూడు కోట్ల వరకు బ్యాంకు రుణాలు ఇచ్చే అవకాశాలున్నట్లు జిల్లా విద్యుత్ శాఖాధికారి ఎస్ఈ నరేష్ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ సదస్సుకు ఆయన హాజరయ్యారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని, ఓవర్ లోడ్‌లో వోల్టేజీ సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. తొలుత డివిజన్ పరిధిలో నూతనంగా బదిలీపై వచ్చిన విద్యుత్ అధికారులు, జేఎల్ఎంలు, సిబ్బందిని పరిచయం చేసుకొని అనంతరం వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించారు. వేసవి కాలంలో గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాల హెచ్చుతగ్గులు లేకుండా చూస్తామన్నారు. అదేవిధంగా పట్టణాల్లో నిరంతర విద్యుత్, నాణ్యమైన విద్యుత్ పరిశ్రమలకు, వినియోగదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించి మరమ్మతులను, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును, కొత్త లైన్లను పునరుద్ధరణను పరిశీలించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు, ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, మాలోతు భీకు నాయక్, అజ్మీర శ్రీను, కుడితి నరసింహారెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, విద్యుత్ డీఈ మధుసూదన్, ఎడీఈ అజయ్, ఏఈలు పావని, నవ్య, లైన్‌మెన్లు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- చిట్టి వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

నవతెలంగాణ-గూడూరు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో భాగమైన బిజెపి కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రలోభాలు పలకడమే తప్ప వారు ఇంతవరకు తెలంగాణకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. గూడూరు మండలానికి సీఆర్ఆర్ గ్రాంట్ కింద రూ.రెండు కోట్ల 50 లక్షలు మంజూరు చేసి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అందజేశారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్ములునాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ.రసూల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు. ముత్యం లక్ష్మీనారాయణ, గుండెంగ మాజీ సర్పంచ్. రవిసింగ్ రాథోడ్, తేజావత్ రామ్‌సింగ్ తండా మాజీ సర్పంచ్ మంగీలాల్, గుండెంగ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలునాయక్, గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రూపురెడ్డి వెంకట్ రెడ్డి, ఓర్సు సూరయ్య, పంజరబోయిన శ్రీను, బత్తుల వెంకన్న., ఎలమందల సమ్మయ్య. యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్.మనోజ్, నాంచారి వినయ్, బెజ్జం మధుకర్, బోడ టంగు, కురింద కళ్యాణ్, తదితరులులో పాల్గొన్నారు.

నేటి టీజీటీటీఎఫ్ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం:



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 6న గురువారం(నేడు) జరగబోయే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .జిల్లా కేంద్రంలో ఈనెల 6 వ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించబోయే జిల్లా నూతన కార్యవర్గం సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రవీందర్‌నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరునాయక్, మహబూబాబాద్ జిల్లా నాయకులు రూప్లానాయక్, కిరణ్ సింగ్ రాథోడ్, వసంత, బిక్కులాల్, తావు, రాంజీ, లింగ్యానాయక్, మూడ్ బాలాజీ, వాంకుడోతు మురళీ, కిషన్, సక్రు, బానోతు రవీందర్, మంగీలాల్, అంగోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళశాల భవనాన్ని వేగంగా నిర్మించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లోని మెడికల్ కళాశాల భవనాన్ని నాణ్యతగా, ప్రణాళికబద్ధంగా, వేగంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం నిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు తాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు



అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్
- కేజీవీబీ వసతి గృహం ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవీబీ) వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపాడు. బుధవారం వసతి గృహంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్‌రూం, పరిసరాలను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు. స్వచ్ఛమైన తాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు. వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు తయారు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కోడి చింతల రాజు, ఎమ్మార్ఐ రహ్మాన్, కేజీవీబీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో జాతీయ నులి పురుగుల దినోత్సవం

- వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, అన్ని విద్యా సంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్



పక్కా ప్రణాళికతో జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహించాలని, వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, అన్ని విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టోప్పో అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం,(నట్టలనివారణ) ఫిబ్రవరి 10, 2025ను పురస్కరించుకొని బుధ వారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరుగుతుందని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వరకు సగం టాబ్లెట్ ని రెండు చెంచాల మధ్య సగం మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పూర్తిగా ఆల్బెండజోల్ మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాలలో పిల్లలకి ఆల్బెండజోల్ టాబ్లెటల్ మొత్తము నమలి మింగే లాగా చూడాలని అన్ని లైన్ అన్నిశాఖల సహాయ సహకారాలతో ఈప్రోగ్రాంను విజయవంతం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో పక్కాగా కామన్ మెనూ డైట్‌ను పాటించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేట్ ప్రాంగణాలలో ఉన్న వాటిపై నిర్వహణ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, చిన్నచిన్న మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే ప్రతిపాదనలు పంపాలని, విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.మురళీధర్, డీఈఓ రవీందర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీల ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రభుత్వ హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, బీఎండబ్ల్యూఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, శ్రీరాములు, డీపీవో హరిప్రసాద్, డీడబ్ల్యువో, ధనమ్మ కేవీ.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈవో రామకృష్ణ, డీవీఎల్ఎం రవి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి


బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి వెంటనే అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో బీసీలు వెనుకబడి పోతున్నారని దుయ్యబట్టారు. రాబోవు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ హక్కుల సాధన సమితి నేతలు వెలుగు శ్రావణ్, చెలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, తండా శ్రీనాథ్, డి.రమేష్ హర్షవర్ధన్ సిలువేరు వికాస్, నిధిగొండ సత్యం, రాజు, మురళి, శ్రీనివాస్, ఉపేందర్, భద్రయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం లో అందజేశారు. ఈసందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, 2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందజేయాలని, బీసీ అట్రాసిటీ చట్టాలను రూపొందించి అమలు చేయాలని, అన్ని జిల్లాలలో బీసీ భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కాసు సాయిచరణ్, మడత నారాయణలు పాల్గొన్నారు.



రైల్వే అండర్ పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం


నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం నడిబొడ్డున ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి మరమత్తుల కోసం మూసి వేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, హైమా గార్డెన్ కాలనీవాసులు బిక్కి వెంకటేశ్వర్లు, అశోక్‌లు చేసిన విజ్ఞప్తి మేరకు రైల్వే అండర్ పాస్ రోడ్డును తాత్కాలికంగా మరమత్తులు చేస్తున్నట్లు ఉపేందర్ తెలిపారు. బుధవారం ప్రొక్లైనర్‌తో అండర్‌పాస్ వద్ద రెండు వైపులలో ఉన్న ముండ్ల చెట్లు, చెత్త చెదారం తొలగించి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. గతంలో ఈదారి గుండా ద్విచక్ర వాహనాలు. ఆటోలు ట్రాక్టర్లు జీపులు కార్లు వెళ్లడానికి రోడ్డు అనుకూలంగా ఉండేది. గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది. సీసీ మొత్తం కొట్టుకపోయింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో అండర్ బ్రిడ్జి లేకపోవడంతో ఓవర్ బ్రిడ్జి ఎక్కి వెళ్లడానికి స్కూల్ పిల్లలకు ఇబ్బందిగా మారింది. హైమాగార్డెన్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

రెవెన్యూ గ్రామాలను కురవి మండలంలో కొనసాగించాలి

నవతెలంగాణ-కురవి

చింతపల్లి, కొత్తూరు(సీ) రెవెన్యూ గ్రామాలను కురవి మండలంలో కొనసాగించాలని మహబూబాబాద్ జిల్లా పరిషత్ సీఈవోను చింతపల్లి మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రంగన్న గౌడ్, కురవి మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నరసయ్య గ్రామ ప్రముఖులు బుధవారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జెర్రిపోతుల రంగన్న గౌడ్ మాట్లాడుతూ గతంలో మాదిరి కురవి మండలలోనే కొత్తూరు(సి) చింతపల్లి గ్రామాలు ఉండాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కామిండ్ల వెంకన్న, డి.వీరన్న, బి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.





వైద్యం వికటించి బాలుడు మృతి..

- ఆస్పత్రి ఎదుట ఆందోళన
- వైద్యుడిపై దాడి..
- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు

నవతెలంగాణ-తొర్రూర్

వైద్యం వికటించి బాలుడు మృతిచెందిన ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. మృతుని తల్లి దాసోజు నాగరాణి, కంటాయపాలెం గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన దాసరి సిద్ధార్థ (16) ఏళ్ల బాలుడు గత రెండు రోజులుగా జలుబు, జ్వరం కారణంగా తొర్రూర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోంకు చికిత్స నిమిత్తం బుధవారం తీసుకువచ్చామని తెలిపారు. అయితే వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యుడు ఇంజక్షన్ చేశాడని, ఇంజక్షన్ చేసిన పది నిమిషాల్లో శ్వాస ఆడడం లేదని సిద్ధార్థ విలవిలలాడుతూ కళ్ళముందే ప్రాణాలు వదిలాడని తల్లి నాగరాణి కన్నీరు మున్నీరై తెలిపింది. ఈఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే బాలుడి మరణానికి కారణమని ఆరోపించారు. పరిస్థితి తీవ్రరూపం దాల్చడంతో కొందరు ఆగ్రహితులు బాధ్యులుగా భావించిన డాక్టర్‌పై దాడికి దిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. దాడికి గురైన డాక్టర్‌ను సురక్షిత స్థలానికి తరలించడంతోపాటు, ఆందోళనకారులను శాంతపరిచే చర్యలు చేపట్టారు.

కుటుంబానికి న్యాయం చేయాలి

మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్

వైద్యుడి నిర్లక్ష్యం వలన మృతి చెందిన బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకొని న్యాయం చేయాలని తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ కోరారు. మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వారని, కంటాయపాలెం ప్రభుత్వ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడని, కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. సాయంత్రం పొద్దుపోయే వరకు మృతదేహంతో ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- తొర్రూర్



విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లం అశోక్‌లు విమర్శించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల నాయకులు నరసింహ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల మూడవ మహాసభలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.8500 కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్ లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యరంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమంత్, నరసింహ, చరణ్, సుశాంత్, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా రవినాయక్

నవతెలంగాణ-మరిపెడ



లంబాడి హక్కుల పోరాట సంఘం విరోచితమైన పోరాటాలకు ఆకర్షితుడై జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎల్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు శివవర్మ నాయక్ సమక్షంలో రవినాయక్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూగులోతు భీమానాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి పోరాటంలో ముందుకు నడుస్తానని, నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి లంబాడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని, భవిష్యత్‌లో జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని రవి నాయక్ తెలియజేశారు. త్వరలో భారీ బహిరంగ సభ సైతం నిర్వహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడలి వెంకన్న, ఎల్‌హెచ్‌పీఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమోజీనాయక్‌లు పాల్గొన్నారు .

దుర్గమ్మ గుడికి రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి తండాకు చెందిన దుర్గమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.25 వేలను జాటోతు హుస్సేన్‌నాయక్, ఎస్టీ కమిషన్ జాతీయ అధ్యక్షులు విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమం జాటోతు హరీష్ నాయక్, బోగోజు నాగేశ్వరాచారి, పొదిల నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు, భూక్య రవి, తేజావత్ పవన్, గుగులోతు బొజ్య, గుగులోతు భీమానాయక్, బానోత్ బాలునాయక్, బానోతు వెంకన్న నాయక్, బానోతు సంపత్ బాధావత్ సుమన్‌నాయక్, సురేష్, వెంకన్న, నరేష్‌కుమార్, పొట్టన్న, వీరు రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళ్లే మండల కేంద్రానికి చెందిన నర్రెడ్ల లచ్చమ్మ (105) ఆరు తరాలను చూసింది. మిత ఆహారమే ఇన్ని రోజులు బతకడానికి కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. లచ్చమ్మకు ఆరుగురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. కాగా లచ్చమ్మకు 50 మంది మనుమలు, మనుమరాళ్లు, మునిమనుమలు, ముని మనుమరాళ్లు అన్నారు.

సంక్షిప్త వార్తలు..

జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిచేలా చేసేది ఫోటోగ్రాఫర్లు : ఎస్సై సందీప్ కుమార్

నవతెలంగాణ-రేగొండ

మన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిచేలా చేసేది ఫోటోగ్రాఫర్లనీ రేగొం డ ఎస్సై ఎస్ సందీప్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్ ఆవరణలో జిల్లా ఫోటోగ్రాఫర్ డైరీని ఆవిష్కరించారు. సం దర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి రూపాన్ని అప్పటికప్పుడు అందంగా, అద్భుతంగా సృష్టించి చిరకాలంగా గుర్తుండేలా చేసే వారు ఫోటోగ్రాఫర్లని అన్నారు. కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల మండల అధ్యక్షులు జంబుల రఘు, శ్రీరాముల రాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, కోశాధికారి బండి కమలాకర్, వెంకటేష్ మండల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్..విడుదల

నవతెలంగాణ-టేకుమట్ల

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో టేకుమట్ల మండల మాజీ సర్పంచులను బుధవారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో బైండోవర్ చేశారు. తమ హక్కులు కాల రాస్తున్నారని ఉద్దమారి మహేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజా మాజీ సర్పంచుల పై ప్రజా వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ అరెస్టులతో తమ పోరాటాన్ని అణచి వేయలేరని అన్నారు. మాజీ సర్పంచుల న్యా యమైన డిమాండ్లను నెరవేర్చాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయా లని కోరారు. మాజీ సర్పంచులు కోలీపాక రాజయ్య, బిలకంటి ఉమేంద ర్రావు, చదువు మధుర మహేందర్ రెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఉద్ధ మారి మహేష్ తదితరులు అరెస్టైన వారిలో ఉన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు వారి ప్రతినిధులతో ఎంపీడీవో ఎల్ భాస్కర్ బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. రాబోవు గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వ హణకు రూపొందించిన సప్లమెంటరీ-2. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను అంద జేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా ఎండి అక్రముద్దీన్

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా మహాదే వపూర్ మండల కేంద్రానికి చెందిన ఎండి అక్రమొద్దీన్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయిపోద్దిన్ ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

అమ్మాయిల సాధికారత కోసం అవగాహన

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినిలకు అమ్మా యిల సాధికారతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఎంపీడీవో అనిత, తహసీల్దార్ విజయలక్ష్మి హాజరై మాట్లాడారు. అమ్మా యిల సాధికారత కోసం ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయ న్నారు. చిన్నతనం నుండే ఆడ పిల్లలు ఒకరి మీద ఆధారపడకుండా ఉండా లని చెప్పారు. ప్రతి రంగంలో ముందుండాలని చెప్పారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోద బిక్షపతికి ఘన సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల

బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో సభ్యత్వం తీసుకొని లాయర్‌గా రిజిస్ట్రే షన్ చేసుకున్న గోదా బిక్షపతికి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యను ఆయు ధంగా మలుచుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే బిక్షపతిని ఆదర్శ తీసు కోవాలని అన్నారు. పేదరికానికి అధైర్య పడకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని అంది పుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగాలన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్ సంగి రవి మాట్లాడుతూ ఎంతోమంది దళిత బహుజ నులకు బిక్షపతి రోల్ మోడల్ అన్నారు. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగీ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ విజయ, బంగారి, దొంతుల శ్రీనివాస్, గ్రామ మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షులు పుల్ల సతీష్ బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంఘీ రవి వర్మ రమేష్, బిక్షపతి పాల్గొన్నారు.

పాఠశాలల నిధులపై చర్చ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం హై స్కూల్ హెచ్ఎం పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన బుధవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం చర్చించారు హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే నిధులు ఏ విధంగా ఖర్చు చేయా లో, అదేవిధంగా విద్యార్థుల ప్రగతి నివేదికపై చర్చించారు. యుపిఎస్ సూరారం హెచ్ఎం ఎర్రయ్య, అంబటిపెల్లి యూపీఎస్ హెచ్ఎం సిహెచ్ మొండయ్య, రాపల్లికోట హెచ్ఎం ఎండి యాసిన్, పెద్దంపేట హెచ్ఎం బిక్షపతి, కృష్ణరావుపేట, ఏనకపల్లి, సూరారం, ఎస్సి, ఎస్ టి కాలనీ బెగుళూరు, ఎల్కేశ్వరం పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవపూర్

జనగామజిల్లా రఘునాథపల్లి గ్రామానికి చెందిన బలిజే చంద్రయ్య 65 భార్య తోడు లేని ఒంటరి జీవనాన్ని భరించలేక జీవితంపై విరక్తి చెంది మహాదేవపూర్ గ్రామ శివారులోని నర్సరీ పక్కన చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు. అతని కొడుకు బలిజే జితేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

ఆర్టికల్ 341 లోబడి వర్గీకరణ చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 341 లోబడి ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహాదేవపూర్ మండల కన్వీనర్ నీర్ల ప్రభాకర్ కోరారు. 2011లో జరిగిన సర్వేను ఇప్పుడు 2025లో జరిగిన సర్వేను పరిశీలిస్తే మాలలను తక్కువ సంఖ్యలో చూపిస్తూ జనాభా ఆనాటికి, ఇప్పటికీ పెరుగుదలలో ఎటువంటి మార్పు లేదని, వచ్చిన సర్వేను వ్య తిరేకిస్తూ రీ సర్వే ఆధారాలు అనుసరించి మళ్ళీ సర్వే చేసి వర్గీకరణ చేయా లని అన్నారు. లేదంటే సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. తమ వాటా తమకు వచ్చేవరకు పోరాటం కొనసా గిస్తాం అన్నారు. ఆయనవెంట మండల కో-కన్వీనర్ మాదరి మధుకర్ మహాదేవపూర్ మండల అన్ని గ్రామాల కన్వీనర్లు, కో-కన్వీనర్లు పాల్గొన్నారు.

ఎంజేపీలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఇద్దరు విద్యార్థుల జ్వర పీడితులను గుర్తించి రక్తన నమూనాలు తీసి ల్యాబ్ కు పంపించారు.క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం శ్రీలత, పాఠశాల స్టాఫ్ నర్స్ ఆశ్ర, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ- ములుగు



ములుగు మండలంలోని జగ్గన్నపేట బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతుల వారీగా విద్యాబోధన చేశారు. ఐటీడీఏ పీఓగా శశికళ, డీడీగా వెన్నెల, ఏటీడీఓగా సుకన్య, వార్డెన్‌గా హారిక వ్యవహరించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మి, రమాదేవి, బన్సీలాల్, జయరాం. రాజు, సృజన, పూర్ణబాయ్, సుశీల, వార్డెన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

కరెంటుకు జంతు ప్రాణం, మనిషి ప్రాణం ఒక్కటే

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ- ములుగు

కరెంటుకు జంతు ప్రాణం మనిషి ప్రాణం మన తేడా ఉండదని, అది ఎవరి ప్రాణాలైనా తీ స్తుందని, పంటల రక్షణ పేరుతో విద్యుత్తుకు మనుషులను చంపడం నేరమని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. పంటచేలలో పంట రక్షణ కొర కు ఏర్పాటు చేసే కరెంటు తీగలు మనుషుల ప్రాణా లు తీస్తున్నాయని ప్రజలకు అవగాహన వచ్చే



విధంగా బుధవారం జిల్లా ఎస్పీ పోస్టర్ ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనుషుల ప్రాణాలు తీస్తున్న కరెంటు తీగలను పంట పొలాల చుట్టూ ఏర్పాటు చేస్తే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ములుగు పోలీస్ స్టేష న్ ఎస్ఐ ప్రతి గ్రామంలో ప్రజలకు అవగా హన కలిగించేవిధంగా పోస్టర్లను ఆయా గ్రామ పంచా యతీ కార్యాలయాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ నలు వాల రవీందర్, సీఐ వి శంకర్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు.

మరింత లోతుకు..!





పెరుగుతున్న నీటి వాడకం పడిపోతున్న భూగర్భజలాలు మేల్కొనకపోతే కటకటే...

నవతెలంగాణ-మల్హర్‌రావు

యాసంగి పంటల సాగుకు నీటి వినియోగం పెరగడంతో భూగర్భ జలమట్టం క్రమంగా తగ్గు తోంది. మండలానికి వరప్రదాయినియైన మానేరు పూర్తిగా ఎండిపోయింది. చిన్నతరహా ప్రాజెక్టులైన బొగ్గులవాగు, కాపురం చెరువుల్లో నీటిమట్టం మరింత తగ్గింది. ఉర చెరువులు, చిన్నచిన్న కుంటలు, బోర్ బావుల్లో గత నెల రోజుల్లో దాదాపు మీ టరు లోతుకు నీటిమట్టం పడిపోయింది. వేసవిలో సాగు నీటి అవసరాలు పెరిగితే భూగర్భ జలాలు పాతాళానికి చేరే అవకాశాలున్నాయి. కాబట్టి అధి కారులు మేల్కొనకపోతే మండలంలో రానున్న వేసవిలో తాగునీటి కటకట రానుందని పలువురు అంటున్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని భూగర్భజలాల అధికారులు సూచిస్తున్నారు.

మండలంలో రబీ సీజన్‌కు సంబంధించిన పంటల సాగు జోరందుకుంది. ఇప్పటికే 6,872 వేలఎకరాల్లో వరి నాట్లు వేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.అయితే వరికే నీటి అవస రం ఎక్కువ ఉంటుంది. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగవుతుండడంతో సాగునీటి అవస రం పెరిగింది. దీంతో భూగర్భ జలాలు తగ్గిపో తున్నాయి. డిసెంబర్‌లో సాధారణ నీటిమట్టం 9.77 మీటర్లు కాగా, జనవరిలో 10.68 మీటర్లకు పడిపోయింది. అంటే భూగర్భజలాలు దాదాపు ఒక మీటరు లోతుల్లోకి వెళ్లింది. ఈసారి వర్షాకాలంలో సాధారణ వర్షపాతమే నమోదైంది. అది కూడా ఒకే సారి దంచికొట్టిన వానలతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయి. తర్వాత వర్షాల జాడ కరువ య్యింది. చాలా చెరువులు ఇప్పటికే ఖాళీ అయ్యా యి. మండలంలో కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జల మట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. పెద్దతూండ్ల, గాదంపల్లి, కిషన్ రావుపల్లి, దుబ్బపేట, అడ్వాల పల్లి, మల్లారం, నాచారం గ్రామాల్లో ముందు నాట్లు వేసిన ప్రాంతాల్లో వరి పొట్ట దశకు వస్తుండగా, తాడిచెర్ల, రుద్రారం,ఎడ్లపల్లి, కొండంపేట, ఇప్పల పల్లి, వెల్లెంకుంట, చిన్నతూండ్ల గ్రామాల్లో ఈ మధ్యే నాట్లు వేశారు. కొన్ని గ్రామాల్లో ఇంకా నాట్లు వే స్తూనే ఉన్నారు. ఆ పంటకు ఇంకా రెండున్నర నెల లకు పైగా నీరందించాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా వరి పొట్ట దశలో ఉన్నపుడు నీరు ఎక్కువ అవసరం. ఇప్పుడే భూగర్భజలమట్టం పడి పోతుండడంతో బోర్లలో ఊటలు తగ్గిపోతున్నాయి. ఎండలు మరింత ముదిరితే భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయి, బోర్లు ఎత్తిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ సీజన్లో పంటలు గట్టెక్కడం కష్టమేననే అభిప్రాయం వ్యక్తమ వుతోంది.

జోరందుకున్న ఎండలు...

సాధారణంగా మార్చిలో ఎండల తీవ్రత కనబడుతుంది. కానీ ఈసారి ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. బుధవారం మండలంలో 34.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైయ్యాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఫిబ్రవరిలో ఎండలు ముదరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండ తీవ్రత తాగునీరు, యసంగి పంటలపై ప్రభావం చూపనుంది. ఈ నేపథ్యంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. దీంతో నీటి వినియోగం పెరిగి భూగర్భ జలమట్టం పడిపో తోంది. నీటిని ఎంత వీలైతే అంత పొదుపుగా వాడుకోవాలి. లేదంటే ఇబ్బందులు తప్పవు. ఏ పంటకు ఎంత అవసరమో అంతమేర నీటినే వాడాలి. విచ్చలవిడిగా వాడితే ఇబ్బందులు తప్పవు.

కేంద్ర దిష్టి బొమ్మ దగ్ధంను అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-వాజేడు

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవటం నిరషిస్తూ దిష్టి బొమ్మ దగ్ధం చేయటాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం వాజేడు మండల కమిటీ ఆధ్వ ర్యంలో వాజేడు మీ సేవ సెంటర్‌లో కేంద్ర దిష్టి బొమ్మను దగ్ధం చేస్తుండగా హెడ్ కానిస్టేబుల్ అడ్డుకొన్నారు. నాయకులను పోలిష్ స్టేషన్ తీసుకెళ్లారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లా డుతూ కేంద్రం తెలంగాణ ను పట్టించుకోవటం లేదని అన్నారు. 8మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా నిధులు కేటాయింపులో అన్యాయం జరిగిందని అన్నారు. బయ్యారం ఉక్కు,కొత్త రైల్వే లైన్ కేటాయింపులు ఊసే లేదన్నారు.



శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయ కులను అరెస్ట్ చే యటం అన్యాయం అన్నారు. నాయకులు జేజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల సౌమ్య పూనెం కృష్ణబాబు తోలేం ముత్తయ్య, జేజ్జరి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య లేకుండా స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-మహదేవపూర్

రానున్న వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్న కాకుండా ముందస్తు చర్యలో భాగంగా అధికారులు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మహా దేవపూర్ మండలం బెగుళూరు, సూరారం, ఎనకపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఆర్డబ్ల్యూ ఎస్ పంచాయతీరాజ్ అధికారులు నీటి సరఫరాను బుధవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ పరిధి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, చేతిపంపులు బోర్వెల్ మోటార్, మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే నీటి సామర్థ్యంను తనిఖీ చేశారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు చేప ట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శులు దామోదర్ రెడ్డి, అంజలి రెడ్డి, సతీష్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్షమాపణ చెప్పాలి

రెడ్డి సంఘం జిల్లా నాయకులు వేముల సమ్మిరెడ్డి

నవతెలంగాణ- ములుగు

రెడ్ల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బే షరుతుగా క్షమాపణ చెప్పాలని రెడ్డి సంఘం జిల్లా నాయకులు వేముల సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో బుదవారం జరిగిన రెడ్డి సమావేశంలో రెడ్డి సంఘం జిల్లా నాయకులు వేముల సమ్మె రెడ్డి మాట్లాడారు. వరంగల్‌లో జరిగిన బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు రెడ్లను కించపరిచేలా ఉన్నాయని, రెడ్ల మనోభావాలను దెబ్బ తీశాయని అన్నారు. ఇకముందు అలాంటి భాష వాడితే రెడ్ల నుండి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని మండిపడ్డారు. కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుమ్మ పిచ్చిరెడ్డి పల్లె జైపాల్ రెడ్డి, చిన్నారెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రెడ్డి నారాయణరెడ్డి, ఇంద్రసేనారెడ్డి ప్రశాంత్ రెడ్డి, రామ్ రెడ్డి, చెంచు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు..

స్వయం ఉపాధిపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - ములుగు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ఉపాధిపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ బి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా లభించే స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాన వక్తగా సఖి సెంటర్ సీఈవో సాల్మన్ రాజు పాల్గొని విద్యార్థులకు వివిధ అవకాశాలపై అవగాహన కల్పిం చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి బాలయ్య, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్, టిఏస్కేసి కన్వీనర్ డాక్టర్ ఎస్ కవిత అధ్యాపకులు డాక్టర్ కె.సరిత, బి శిరీష, డి రాధిక, డాక్టర్ ఎం అనిల్‌కుమార్, డాక్టర్ బి జగదీష్, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ పి విజిత, ఆర్ తేజోలత, ఎండి మౌలానా, టీ అనిత, వి. నవీన్, వి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్టు ఉపయోగించు కోవాలి

బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి

ములుగు ఎక్సైజ్ ఎస్ఐ పాలకుర్తి లింగాగౌడ్

నవతెలంగాణ- ములుగు

కాటమయ్య రక్షణ కిట్టు ను ప్రతి గీత కార్మికుడు ఉపయోగించు కోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి, ములుగు ఎక్సైజ్ ఎస్ఐ పాలకుర్తి లింగా గౌడ్ కల్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామంలో మండలం లోని వివిధ గ్రామాల్లో కల్లు గీత వ త్తి చేస్తున్నా గీత కార్మికులకు మూడో విడత సేఫ్టీ మోకుల ట్రైనర్స్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గుండెబోయిన రవిగౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్, పులి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం 40 మంది గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ విడతల వారీగా కాకుండా వృత్తి చేస్తున్నా ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికి సేఫ్టీ మొకులు ఇవ్వాలని కోరారు. కారుపోతుల సత్యం గౌడ్, మూల రత్నాకర్ గౌడ్, కోటగిరి సురేందర్ గౌడ్, గట్టు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలు నిలిపేయాలని వినతి

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీ సమీపంలో జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక తహసిల్దార్ శ్రీరాముల శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70,పిసా చట్టాలను అధికారులు తుంగలో తొక్కుతూ, చట్ట విరుద్ధంగా అక్రమ అనుమతులు ఇస్తూ,ఏజెన్సీ సంపదను కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిసా గ్రామసభ ఆమోదం లేకుండా మైనింగ్ (గ్రావెల్)తవ్వకాలకు మైనింగ్ ఏడి, రెవిన్యూ శాఖ అధికారులు అను మతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అక్రమ అనుమతలు పొంది ఏజెన్సీ సంపదను నాన్ ఏజెన్సీ మండలంలో ఇసుక ర్యాంప్ కొరకు గ్రావెల్ తరలిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని, ఏజెన్సీ చట్టాలను అపహాస్యం చేస్తున్న మైనింగ్,రెవెన్యూ,శాఖల అధికారులపై చర్యలు తీసుకుని వారిని సస్పెండ్ చేయాలన్నారు. బచ్చల కృష్ణబాబు,తోలం ముత్తయ్య, పూనెం కృష్ణబాబు, జెజ్జరీ ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా కోగిల రాంబాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు జన్మదినం సందర్భంగా బుదవారం జిల్లా కేంద్రంలో కోగిల రాంబాబుకి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేపించి ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. రాంబాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని తెలిపారు. రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మైనారిటీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాలొన్నారు.

నెమళ్ల గుట్ట జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలోని జబ్బునిగూడెం శివారు లోని గిరిజన ఇలవేల్పు నెమళ్ల గుట్ట సమ్మక్క సారలమ్మ ,నాగులమ్మ జాతర వాల్ పోస్టర్‌ను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై టీవీ ఆర్ సూరి ఆవిష్కరించారు. జాతర నిర్వహణలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలగ కుండా శాంతియుత వాతావరణం లో జాతర జరిగేలా సహకరించాలన్నారు. జాతర ఈ నెల 11వ తేది నుండి 14 వ తేదీ వరకు వైభవంగా జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని ఆలయ ప్రధాన పూజారి కె నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, సీనియర్ నాయకులు కారుపోతుల నర్సయ్య, దామెర సారయ్య, హిదయతుల్లా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మల్లన్నపై రెడ్డి సంఘం ఫిర్యాదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెడ్డి సామాజిక వర్గాన్ని పదేపదే దూషిస్తున్నందున చింతపండు నవీన్ ఎలియాస్ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీపై బుధవారం స్థానిక పస్రా పోలీస్ స్టేషన్‌లో మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు సంఘం అధ్యక్షుడు సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి తెలిపారు. వరంగల్ సభలోను ఇతర మీడియా సంస్థలతో మాట్లాడుతున్న క్రమంలో రెడ్డి సామాజిక వర్గంపై అసభ్యకర పదజాలాన్ని వాడారని, 10శాతం రిజర్వేషన్లపై సుప్రీం తీర్పుకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ హోదాలో ఉండి మాట్లాడడం తగదన్నారు. అతనిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రమాదేవి, పూలమ్మ, సమ్మక్క, సంధ్యారెడ్డి, యాదిరెడ్డి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ పట్ల హర్షం

నవతెలంగాణ - ములుగు

బీసీ కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి నందుకు బుధవారం జిల్లా కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ మహిళ శిశు సంక్షేమ గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్ర భుత్వానికి జిల్లా బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఈ నిర్ణయం తీసుకోవడం హర్షిం చదగ్గ విషయమని అన్నారు. టీపీసీసీ సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాజేం దర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, వ మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రేగ కల్యాణి, ములుగు మండల అధ్యక్షులు చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించిన రాష్ట్ర ప్రభు త్వానికి బీసీల అందరూ రుణపడి ఉంటారని బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకు, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

టేకుమట్ల : బీసీ కులగణన,ఎస్సీల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ని లిచిపోతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం బీసీ కులగణన, 42శాతం రిజర్వేషన్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టేకుమట్ల మండల కేం ద్రంలో సంబరాలు జరిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్య క్షుడు బండ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, కోశాధికారి శాస్త్రాల కిరణ్, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు క్రాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : అసెంబ్లీలో కులగణన రిజర్వేషన్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వ





ర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహిం చారు. చల్లూరి మధు, దాట్ల శ్రీనివాస్, క్యాథరాజు సాంబమూర్తి, పైడిపల్లి రమేష్, ముంజాల రవీందర్,పిల్లలమర్రి నారాయ ణ, గురజాల రవి, పొనగంటి శ్రీనివాస్, నాగపురి సమ్మయ్య గౌడ్, రమణాచారి, పుల్ల మహేష్, గన్నారపు రమేష్,కావేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | ఫిబ్రవరి 06, 2025 | www.navatelangana.com

గౌడ సంఘం మండల అధ్యక్షుడు సోమయ్యకు సన్మానం



నవతెలంగాణ-రాయపర్తి

గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొండూరు గ్రామానికి చెందిన పులి సోమయ్యను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. చేశారు. ఈసందర్భంగా జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి ప్రజా సేవలో ఉంటున్న పులి సోమయ్య నిబద్ధత కలిగిన వ్యక్తి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు వరించాలని వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు ఆకుల సురేందర్‌రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ.నయీం, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, సోమేశ్వర్‌రావు, సత్యనారాయణరావు, ఉపేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి

పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, మండల నాయకులు చీమల భిక్షపతి, రంగు కుమారస్వామి, వినోద్, రంజిత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ మరణించగా బుధవారం మాజీ ఎమ్మెల్యే రమేష్‌ను చింతనెక్కొండ మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్, మాజీ ఉప సర్పంచ్ దర్శోజు దేవేందర్‌చారి, మాజీ వార్డు సభ్యులు జీడి గట్టయ్య, మదూరి రాజు, నాయకులు మాజీ ఎంపీటీసీ దబ్బెట యాలాద్రి, నరేష్, పుట్ట నరేష్, యుద్ధం దేవేందర్, మురళీ, ఆబోతు శ్రీనులు అరూరిని పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చీదురు క్రిష్టయ్య, రంగు సమ్మక్క కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, ఐనవోలు దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు బందెల వెంకన్న, దారం పూర్ణచందర్, మండల మాజీ అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, యువజన కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, దౌలత్‌నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కండేయ, మేచినేని మాధవ రావు, కత్తుల ఐలయ్య, రంగు వెంకన్న, కత్తుల వెంకన్న (చిన్న)యూత్ నాయకులు అజయ్‌రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూక్య రామోజీకి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు భూక్య రామోజీ తండ్రి మృతి చెందడంతో ఆకుటుంబాన్ని వర్ధన్నపేట ఎఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య బుధవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చైర్మన్ వెంట మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను, కాంగ్రెస్ నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

జీపీ మల్టీ పర్పస్ వర్కర్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న తాళ్ల ప్రభా కర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్, మాజీ ఉప సర్పంచ్ ధర్శోజు దేవేందర్‌చారి, మాజీ ఎంపీటీసీ దబ్బెట యాలాద్రి, నాయకులు జీడిగట్టయ్య, మదూరి రాజు, జీడి ప్రసాద్, దబ్బెట నరేష్, పుట్ట నరేష్ ,ఇద్దం దేవేందర్, మురళీ, ఆబోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ.. ద్విచక్ర వాహనదారుడు మృతి..


నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం జంక్షన్ వద్ద బుధవారం జరిగిన ప్రమాదంలో ఓద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఏనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన సిద్దోజు సదానందం (55) బుధవారం తన ద్విచక్ర వాహనంపై కాశిబుగ్గకు వెళ్తున్న క్రమంలో రెడ్డిపాలెం జంక్షన్ వద్ద గొర్రెకుంట నుండి కొత్తపేట వైపు వెళ న్న లారీ అతి వేగంగా వచ్చి సదానందంను ఢీ కొట్టగా తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించారు. మృతుని భార్య సిద్దోజు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మతదేహం లభ్యం

ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరేపల్లి గ్రామ శివారులో ప్రధాన రహదారి ప్రక్కన పాడుబడ్డ వ్యవసాయ బావిలో బుధవారం మగ వ్యక్తి మృతదేహం లభించినట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు. మృతుడు చనిపోయి దాదాపు 15రోజుల పైన అవుతుందని, మొహం గుర్తుపట్టలేని స్థితిలో ఉందన్నారు. మృతుని వయసు దాదాపు 50నుండి 55సంవత్సరాలు ఉంటుందన్నారు. మున్సిపల్ జవాన్ హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపాడు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...



నవతెలంగాణ-గీసుగొండ

అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణన మీద తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందిచి ఆమోదం తెలిపిన సందర్భంగా గీసుకొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ బీసీ కులగణన ఎస్సీ వర్గీకరణ చేయడం చాలా గొప్ప విషయమనానన్రు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు..



నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ పరిధిలోని 16 వ డివిజన్ ధర్మారంలో గల ఎస్బీ బంక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత సం తోష్‌ల బృందం 300 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వారికి సంతోష్, డాక్టర్లు లక్ష్మణ్,శ్రీనాథ్, నవీన్, రమేష్ డీఎంవో శాంతి స్వరూప్, బంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శివరాంకు గోల్డ్ మెడల్ ప్రధానం..



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి తేజావత్ శివరాం ఫిబ్రవరి 2న ముంబాయిలో కరాటే నేషనల్ టోర్న మెంట్‌లో తెలంగాణ తరుపున పాల్గొని అత్యంత ప్రతిభ కనపరచి గోల్డ్‌మెడల్ సాధించారు. బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య సిరినాయక్, శివరాం నాన్న తేజావత్ రవి, కరాటే కోచ్ బీరు నాయక్, ఉపాధ్యాయ బృందం కేదాసు వాసుదేవ్, బి.శ్రీరాం, భరత్‌వ్యాస్, మాధవీ, లత, అశోక్‌రెడ్డి, శ్రీదేవి, కళ్యాణి, శోభ, జబర్లాల్, పద్మావతి, నాగమణి, పీడీ. దివ్యభారతి, రవీందర్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

హెల్త్ క్యాంపు నిర్వహణ అభినందనీయం..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ పరిధి లోని బట్టు తండలో బీఆర్ఎస్ యువ నాయకుడు అశోక్ నాయక్, మిత్ర బృందం ఆధ్వర్యం లో మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా రోగులకు పలు వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వైద్యాన్ని గ్రామీణ ప్రజలకు, తండా వాసులకు అందించడమే లక్ష్యంగా బాధ్యతతో యువ



నాయకుల నేతృత్వంలో ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పల్లె దావఖాన, బస్తీ దావాఖానలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యాన్ని చేరువ చేశారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం, కేసీఆర్ నాయకత్వ పటిమకు నిదర్శమన్నారు. వరంగల్ సైతం 24 అంతస్తుల స్పూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి పనులు పూర్తి చేసి, ప్రజా వైద్యానికి ప్రభుత్వాలు ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. భవిష్యత్తు ఇలాంటి మెడికల్ క్యాంపులు మరిన్ని జరిగేలా యువత జాగృతం అవ్వాలని, తనవంతు సహకారం కూడా ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుష్మ మహేష్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, జీడి గట్టయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, దబ్బెట నరేష్, శేఖర్, ఏర్పుల రాజు, కాసాని మల్లికార్జున్, గాడిదల శ్రీనివాస్, యుద్ధం దేవేందర్, రంజిత్, కర్ణాకర్, మురళీ, తరుణ్ వంశీగౌడ్, సుమన్‌గౌడ్, రాజేష్ గౌడ్, లక్ష్మణ్, సతీష్‌రెడ్డి, శివ, మురళి, సునీ ల్‌రెడ్డి, కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని ఏనుగల్లు శివారు నర్రగోడ్ల తండాకి చెందిన అసావత్ లక్ష్మణ్ మరణించగా బుధవారం రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్‌లు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, అమ్మి ఈర్యానాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు అసావత్ రవి, సీనియర్ నాయకులు



రంగు కుమార్, భిక్షా నాయక్, జలపతి, చిరుత విజయ్, బాబు, వెంకన్న, రవినాయక్, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండల కేంద్రంలో ధర్మిని నారాయణ, చీదురు క్రిష్టయ్య పుల్లూరి ఎల్లమ్మ, నీరటి రాములు ఇటీవల



మృతిచెందారు. కాగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, నాయకులు గోనె సంపత్, ఏకాంతం, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం..

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. ఈకార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, చిర్ర సూరి, కోరబోయిన కుమారస్వామి, సుధమల్ల భాస్కర్, అయిత నగేష్, రైతు సంఘం నాయకులు ఓదెల రాజయ్య, మైదం పాణి, సుద్దాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు..

బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-వరంగల్



స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణన ప్రకారం 56 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బుధవారం డీఆర్‌ఓ విజయలక్ష్మికి బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కుల గణన ప్రకారం 56 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, నగరపంచాయితీ మున్సిపల్, కార్పోరేషన్, జిల్లా పరిషత్ చైర్మన్‌లలో 56శాతం పదవులివ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజు, జిల్లా సహాయ కార్యదర్శులు చీకటి ప్రకాష్, బొట్ల శ్రీనివాస్, బచ్చలి స్వప్న, వైశాలి వీరాస్వామి, చింతకింది శ్రీవారి, కట్కోజు చంద్రశేఖర్, పరికరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి అత్యుత్సాహం..?

బంధువులు, ముఖ్య అనుచరులతో కలిసి
కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై దాడికి యత్నం
ఝూన్సీరెడ్డిని వివాహ వేడుకలకు
హాజరు కావద్దని అన్నందుకే కుట్ర

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడి అత్యుత్సాహం పాలకుర్తిలో చర్చనీయాంశంగా మారింది. బ్రఆర్ఎస్ నాయకుడి కుమారుడి వివాహ వేడుకల సందర్భంగా మంగళవారం రాత్రి జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వివాహ వేడుకలకు బయలుదేరడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడి వివాహ వేడుకలకు వెళ్ళకూడదని, గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశాడని, పాలకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాకూబ్ ఝూన్సీరెడ్డికి వివరించారు. యాకూబ్ ఝూన్సీరెడ్డిని అడ్డుకున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు తన బంధువులు, ముఖ్య అనుచరులతో కలిసి యాకూబ్ పై దాడి చేసేందుకు యత్నించాడని తెలిసింది. నాపై ఝూన్సీ రెడ్డికి ఫిర్యాదు చేస్తావా, ఎంత ధైర్యం నీకు అంటూ దాడి చేసేందుకు డివైడర్ దాటేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. దీంతో కొంతమంది నాయకులు బీఆర్ఎస్ నాయకుడికి నచ్చజెప్పడంతో బంధువులు, ముఖ్య అనుచరులతో కలిసి వెనుదిరిగి వెళ్ళాడు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై దాడికి యత్నించడంతో పాలకుర్తిలో ఎక్కడ చూసినా చర్చ జరుగుతుంది. వివాహ వేడుకలు ముగిసి రెండు రోజులు గడవక ముందే దాడికి యత్నించడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. అంతర్గతంగా చర్చించుకునే వ్యక్తిగత అభిప్రాయాలు బయటకు ఎలా వెళ్లాయని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ మొదలైంది.

రాష్ట్ర స్థాయిలో పీటీసీకి రెండు బహుమతులు కైవసం

పీటీసీ ప్రిన్సిపాల్ పూజ



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కరీంనగర్ జిల్లా పోలీస్ శిక్షణ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ పోలీస్ శిక్షణ కళాశాల పోలీస్ అధికారులు అద్భుతంగా ప్రతిభ చాటి రెండు బహుమతులను సాధించారు. బుధవారం ఈ సందర్భంగా పీటీసీ ప్రిన్సిపాల్ పూజ హాజరై ఆర్మ్ రెజ్లింగ్‌లో ఆర్‌ఐ కాశీరామ్ (ద్వితీయ బహుమతి, యోగాలో హెడ్ కానిస్టేబుల్ ఎం.దేవేందర్ ద్వితీయ బహుమతి సాధించినందుకు వారిని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవిష్యత్‌లో జరగబోయే స్పోర్ట్స్ మీట్‌లో మరిన్ని బహుమతులు పొందాలని ఆకాంక్షించారు.

దళితుల ఐక్యత దెబ్బతీసేందుకే వర్గీకరణ

మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-కాశిబుగ్గ

దళితుల ఐక్యత దెబ్బతీసేందుకే ప్రభుత్వం వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని తెలంగాణ మాల మహానాడు నాయకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం మాల మహానాడు నాయకులు కాశిబుగ్గలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లం కుమార్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ జిల్లా కన్వీనర్ కడారి కుమార్ మాట్లాడుతూ మాలల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ పేరుతో మాలలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. మాలల జనాభాకు అనుగుణంగా ఆరు శాతం రావలసిన వాటాను ఐదు శాతానికి పరిమితం చేశాన్నారు. కాగా మాల మహానాడు నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు మాలమహానాడు నాయకులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుప్పరి నరసింహస్వామి, అంకేశ్వర రామచందర్, ఉసిల్ల ఉదయ్, ముడుసు నరసింహ, అంకేశ్వరపు సతీష్, దాసరి రాజేష్, బెజ్జం పాపారావు, జక్కుల భాస్కర్, గాలిరాజ్ కుమార్, గుజ్జ రజిని బాబు, ఉసిల్ల దయాకర్, కడారి కుమార్, రమేష్ నాగరాజు, రాజేష్, జగపతి, కనకయ్య, నీలం వినీత్, నరేష్, నీలం స్వామి, త్రివేణి, మల్లికాంబ, కళ్యాణి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ బ్యాంకింగ్ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీపీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు www.tgbc-studycircle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178 పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో.. పరిసరాల పరిశుభ్రత

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థినివిద్యార్థులు కళాశాల ఆవరణంలో ఉన్నటువంటి చెత్త, ముళ్ళకంప చెట్లను తొలగించారు. కళాశాలలో ఉన్నటువంటి చెట్లకు పాదులు శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ వీవీ గిరి, ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకురాళ్లు స్నేహ, లైబ్రరీన్ వెంకటలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకమైనది

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేకమైనదిగా, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనటువంటి బడ్జెట్‌గా ఉందని, బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం జాతీయ పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, ఏఐపీకేయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్న చంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పోమ్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగయ్య, బీకేయూ జిల్లా కార్యదర్శి చింత కుంట్ల వెంకన్న, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే.మదర్, రైతు కార్మిక సంఘాల నాయకులు ఎస్‌కే.తాజ్‌పాషా, ముంజంపల్లి వీరన్న, గునిగంటి రాజన్న, మైనం యాకయ్య, సమ్మెట రాజమౌళి, ఉమాగాని సత్యం, భాస్కర్‌రెడ్డి, ఎస్‌కే.బాబు, దుడ్డేల రామ్మూర్తి, చింత వెంకన్న, తోకల వెంకన్న, ఎండీ.జబ్బార్, నూకల మురళి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లులలో కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక బిల్లుగా తీసుకు వచ్చిందని వారు మండిపడ్డారు.

ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ

ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ కమిటీని మండల కన్వీనర్ ఎడెల్లి పరశురాములు ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షులు అయినాల వెంకన్న సహకారంతో బుధవారం పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా భాషిపంగు వీరబాబు, ఉపాధ్యక్షులుగా సోమారపు రమేష్, కార్యదర్శిగా భాషిపంగు సునీల్, కోశాధికారిగా ఎడెల్లి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జినక సతీష్, సహాయ కోశాధికారిగా భాషిపంగు విజయ్, ప్రచార కార్యదర్శిగా భాషిపంగు గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు శాగంటి రమేష్, పోలెపాక ప్రవీణ్, ఇరుగు రవీందర్, మరిపెడ పట్టణ మాదిగ యువకులు, గ్రామ పెద్దలు ఎడెల్లి సైదులు, మట్టె కాటయ్య, భాషిపంగు రవికాంత్, బాసిపంగు లక్ష్మయ్య, బాసిపంగు శ్రీరాములు, భాష పొంగు శ్రీను, ఎడెల్లి ఇద్దయ్య ఎడెల్లి రవి, ఎడెల్లి సత్యనారాయణ, భాషిపంగు సురేష్, బాసిపొంగు కృష్ణ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు భాషిపంగు రంజిత్, ఇరుగు హరీష్, మట్టె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎబీసీడీ వర్గీకరణతో బైండ్ల కులానికి ఒరిగిందేమీ లేదు

తెలంగాణ బైండ్ల కుల రాష్ట్ర నాయకుడు జిలకర యాలాద్రి



నవతెలంగాణ-నెల్లికుదురు

ఎబీసీడీ వర్గీకరణతో 30 ఏళ్ల పోరాటంతో బైండ్ల కులానికి ఒరిగింది ఏమీ లేదని, వాస్తవానికి అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బైండ్ల కుల రాష్ట్ర నాయకుడు జిలకర యాలాద్రి అన్నాడు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ దళితుల ఎబీసీడీ వర్గీకరణ 30 ఏళ్ల పోరాటంతో బైండ్ల కులానికి ఒరిగిందేమీలేదని, అన్యాయమే జరిగిందన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ

జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమళ్ళ మహేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే దళితులను విచ్ఛిన్నం చేసేందుకే ఎస్సీ వర్గీకరణ తెరమీదకి తీసుకొచ్చిందని, జస్టిస్ చంద్ర చూడ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ దళితుల ఐక్యతను దెబ్బతీశారని జాతీయ మాల మానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమళ్ళ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్‌కుమార్‌లు మండిపడ్డారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎనమాల ప్రభాకర్‌లతో కలిసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలి ఉభయసభలలో ఆమోదించిన ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, జిల్లా, పట్టణ నాయకులు కారం ప్రశాంత్, మద్దెల రమేష్, బాణాల సంజీవ, పగిడిపల్లి రాములు, ఆశోద ప్రవీణ్‌తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలలో.. యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-గార్ల:

మామిడి తోటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్, సైంటిస్ట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామంలో మామిడి తోట రైతులకు బుధవారం మామిడి తోట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోటలో ఎరువులు తగిన మోతాదులో వాడాలని, మామిడి తోటలో చీడ పీడల నివారణ చర్యలు సకాలంలో చేపట్టాలన్నారు. ప్రస్తుతం మామిడి పూత దశలో ఉందని, మామిడి తోట సాగు చేసే రైతులు ఉద్యానవన శాఖ, హార్టికల్చర్, వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. ఈసదస్సులో కేవీకే మల్యాల కో-ఆర్డినేటర్ డాక్టర్ మాలతి, జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, హార్టికల్చర్ సైంటిస్ట్ రాంబాబు, ఎవో కావటిరామారావు, సంబంధిత అధికారులు శాంతిప్రియా, ప్రియా దర్శిని, రమేష్, రైతులు గడ్డిపాటి రాజారావు, నర్సింహరావు తదితరులు ఉన్నారు.

